RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 234  మంగళవారం, జనవరి 06 2026,  పేజీలు - 8  వెల : 3/-




## ఆ పార్టీ నేతలు భయపడి సభను వదిలి వెళ్లారు



హైదరాబాద్ : తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ హాజరుకాకపోవడంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్ర విమర్శలు చేశారు. శాసనసభలో శుక్రవారం మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించిన ఆయన, ప్రజా సమస్యలపై చర్చ నుంచి తప్పించుకోవడమే బీఆర్ఎస్ వైఖరని మండిపడ్డారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పాలమూరుఉ రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై చర్చ జరగాలని బీఏసీ (దీూజ)లో బీఆర్ఎస్ పట్టుబట్టిందని భట్టి గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం చర్చకు సిద్ధమవ్వగానే, సమాధానం చెప్పలేక ఆ పార్టీ నేతలు భయపడి సభను వదిలి వెళ్లారని ఆరోపించారు. "ఏదైనా అంశంపై ఇబ్బంది అనిపించిన రోజున వాకౌట్ చేస్తే అర్థం ఉంది. కానీ మిగతా రోజులన్నీ సభకు ఎందుకు రాలేదో బీఆర్ఎస్ ప్రజలకు సమాధానం చెప్పాలి" అని భట్టి ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా ప్రజల గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇక శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత భావోద్వేగానికి గురైన అంశంపై స్పందించిన భట్టి, ఆమె మాట్లాడిన ప్రతి మాట సభ రికార్డులో నమోదైందని తెలిపారు. సభలో జరిగిన పరిణామాలన్నింటినీ ప్రభుత్వం గమనిస్తోందని, నిబంధనల ప్రకారమే చర్చలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసి రాష్ట్రాలపై భారం మోపుతున్న విషయంపై చర్చించాల్సిన బాధ్యత ప్రతిపక్షనిదే కాదా అని భట్టి ప్రశ్నించారు. "ఉపాధి హామీ పథకం బీఆర్ఎస్‌కు ఇంపార్టెంట్ కాదా? పేదల సమస్యలను మీరు గుర్తించారా లేదా? చర్చలో పాల్గొనకుండా సభను బహిష్కరించడం ప్రజలకు చేసిన అన్యాయమే" అని ఆయన ఫైర్ అయ్యారు. శాసనసభ ఎన్ని రోజులు జరగాలి, ఏ అంశాలపై చర్చించాలన్నది పూర్తిగా స్పీకర్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని భట్టి స్పష్టం చేశారు. ప్రభుత్వం మాత్రం ప్రజా సమస్యలపై ఏ సమయంలోనైనా చర్చకు సిద్ధంగా ఉందని, బీఆర్ఎస్ తన వైఖరిని మార్చుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హితవు పలికారు.

## కృష్ణా జలాలపై బీఆర్ఎస్‌ది రాజకీయ డ్రామా



హైదరాబాద్ : తెలంగాణ రైతుల ప్రయోజనాల కంటే బీఆర్ఎస్‌కు రాజకీయాలే ముఖ్యమయ్యా యని మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థా యిలో విమర్శించారు. కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు 299 టీఎం సీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలకు ఎలా ఒప్పుకున్నారో బీఆర్ఎస్ సమా ధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాలను ఏపీకి దోచిపెడుతోందని కేసీఆర్ ఆరోపిస్తున్నారని, కానీ వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియ జేయాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో చర్చ పెట్టినప్పుడు బీఆర్ఎస్ సభకు ఎందుకు రాలేదని జూపల్లి ప్రశ్నించారు. కృష్ణా జలాలపై నిజంగా చర్చకు సిద్ధమైతే అసెంబ్లీకి వచ్చి వాదించాలని ఆయన సవాల్ విసిరా రు. కేంద్రంతో కేసీఆర్‌కు మంచి సంబంధాలు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం వాటిని వినియోగించలేదని మంత్రి ఆరోపించారు. జూరాల ప్రాజెక్ట్ నుంచి శ్రీశైలంకు నీటి వనరును మార్చడం వెనుక అవినీతి ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. జూరాల కింద రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదని, కల్వకుర్తి కింద రిజర్వాయర్ ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. అదేవిధంగా, సరైన ప్రదేశం కాకపోయినా ప్లేగ్రౌండ్‌లా ఉన్న ప్రాంతంలో 50 టీఎంసీల సామర్థ్యంతో మల్లన్న సాగర్‌ను నిర్మించారని విమర్శించారు. ఈ నిర్ణయాల వల్ల రైతులకు తగిన ప్రయోజనం దక్కలేదని ఆయన అన్నారు. కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ మాటలకు, చర్యలకు పొంతన లేదని, ప్రభుత్వం మాత్రం పారదర్శకంగా చర్చకు సిద్ధంగా ఉందని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

## ఏపీ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, జనవరి 5: ఏపీ ప్రాజెక్టులపై తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. (సోమవారం) అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్ చాట్ చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్షంగా హాజరవుతానని స్పష్టం చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ- గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొచ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అతిత్వరలో మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ



హైదరాబాద్, జనవరి 5: తెలంగాణ రాష్ట్రం త్వరలోనే మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారనున్నట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణకు చెంది న కేవలం 17 మంది మావోయిస్టులు మాత్ర మే మిగిలి ఉన్నారని పోలీసు వర్గాలు పేర్కొ న్నాయి. వీరి పూర్తి వివరాలతో కూడిన జాబితా ఇప్పటికే పోలీసుల వద్ద ఉందని తెలి పారు. ఈ 17 మంది మావో యిస్టులు లొంగిపోతే, తెలంగాణ పూర్తిగా మా వోయిస్టు ప్రభావం నుంచి విముక్త మవు తుందని అధికారులు స్పష్టం చేశారు. నేపథ్యంలో తెలంగాణ డీజీపీ శివధర్ మావోయిస్టులులొంగి పోవాలనివిజ్ఞప్తి చేశారు. నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడమే కాకుండా, ముందుగానే నేరాలను నివారించడం కూడా ఆధునిక పోలీ సింగ్‌లో భాగమని సజ్జనార్ స్పష్టం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు సుప్రీంలో హరీష్‌రావుకు ఊరట



న్యూఢిల్లీ, జనవరి 5: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకుసుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్ర వాదనలు వినిపించారు. అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించారంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ఈరోజు సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది.

## తెలంగాణలో విద్యా వ్యవస్థ ఆగమైతోంది



హైదరాబాద్ : శంషాబాద్‌లోని ఎస్సాస్సార్ కన్వెన్షన్‌లో జరిగిన ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ విద్యా రంగం పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. ఒక తరం భవిష్యత్తు నాశనమయ్యేలా విద్యా వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సుమారు 6 వేలు స్కూళ్లు మూతబడితే, వాటిని తెరిపిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ ఒక్క ఏడాదిలోనే మరో 1500 స్కూళ్లను మూసివేసిందని బండి సంజయ్ ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలైన టీచర్లు, బెంచీలు, మరుగుదొడ్లు లేకపోవడం వల్లే దాదాపు 2 వేలకు పైగా స్కూళ్లలో ఈ ఏడాది ఒక్క విద్యార్థి కూడా చేరలేదని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇస్తామన్న 5 లక్షల భరోసా కార్డులు, ఉచిత ఇంటర్నెట్, స్కూటీల హామీలు ఏమయ్యాయని ఆయన నిలదీశారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్లకు చేరడంతో రాష్ట్రంలో ప్రైవేట్ కాలేజీలు మూతపడుతున్నాయని, దీనివల్ల వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల కోసం కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం యువతను వంచిస్తోందని, నిరుద్యోగుల పక్షన నిలబడి ఏబీవీపీ కార్యకర్తలు పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు, ఏబీవీపీ దిగ్గజ నేత జనమంచి గౌరీశంకర్ జీ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన 'యువ పురస్కారాన్ని' నల్గొండకు చెందిన సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్‌కు బండి సంజయ్ అందజేశారు. గౌరీశంకర్ జీ జీవితం విద్యార్థి లోకానికి ఆదర్శమని, నక్సలిజం కోరల్లో చిక్కుకున్న విద్యార్థులను బ్యాలెట్ వైపు మళ్లించిన గొప్ప నాయకుడని కొనియాడారు. 2026 మార్చి నాటికి దేశాన్ని నక్సల్స్ రహిత భారత్‌గా మార్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు వద్దు సమైక్యత అవసరం



గుంటూరు జిల్లా, జనవరి 5 : తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలున్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభలో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులిచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.

## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ మొదలైన చలి పంజా



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ ముఖ్య గమనికను జారీ చేసింది. గత కొద్ది రోజులుగా కాస్త తగ్గుముఖం పట్టిన చలి తీవ్రత మళ్లీ పుంజుకోనుంది. సోమవారం నుంచి సుమారు వారం రోజుల పాటు ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయే ఛాన్స్ ఉండటంతో జనం అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. తెలంగాణలో చలి గాలుల ముప్పు: తెలంగాణలో రానున్న వారం రోజులు రాత్రి వేళల్లో చలి విపరీతంగా ఉండబోతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో 'కోల్డ్ వేవ్' పరిస్థితులు ఏర్పడవచ్చు. పగటిపూట ఎండ ఉన్నప్పటికీ, ఉష్ణోగ్రతలు 25-26 డిగ్రీలకే పరిమితం అవుతాయి. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉన్నందున వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం ఇలా: ఏపీలో కూడా చలి తన ప్రభావాన్ని చూపబోతోంది. అమరావతి వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో ఈశాన్య మరియు తూర్పు దిశల నుంచి గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో రాగల మూడు రోజుల పాటు ఉత్తర కోస్తా ఆంధ్ర, రాయలసీమ మరియు యానాం ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొంటుంది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఉదయం పూట దట్టమైన పొగమంచు కమ్మేసే అవకాశం ఉంది. అయితే, తెలంగాణతో పోలిస్తే ఏపీలో కనిష్ట ఉష్ణోగ్రతల్లో భారీ మార్పులు ఉండకపోవచ్చు కానీ చలి గాలి ప్రభావం మాత్రం కనిపిస్తుంది. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు మరియు శ్వాసకోశ ఇబ్బందులు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తెల్లవారుజామున ప్రయాణాలు చేసేవారు పొగమంచు కారణంగా జాగ్రత్తగా వాహనాలు నడపాలని అధికారులు కోరుతున్నారు. ఈ వారమంతా ఆకాశం నిర్మలంగా ఉండి పొడి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్. ఛీమ శ్రీనివాస్ రావు గారి



**వస్తవ తెలంగాణా డైలీన్యూస్ ఆల్వాల్ 5/.** పిలుపు మెరకు ఆదివారం నాడు మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ ప్రొ. జయశంకర్ ప్రాంగణంలో రిలే నిరాహార దీక్ష ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జి పుట్నాల కృష్ణ నిర్వహణ బాధ్యత వహించిన ఈ కార్యక్రమంలో ఫోరం అద్యక్షులు డా.చీమ శ్రీనివాస్ రావు గారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆవేదనను, ఉద్యమకారుల ఫోరం కృషిని అసెంబ్లీలో ప్రస్తావించిన బీజేపీ పక్ష నేత నిర్మల్ శాసనసభ సభ్యులు శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి గారికి కృతజ్ఞలు తెలిపారు. సానుకూలంగా స్పందించే టి.పి.సి.సి. అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గార్లకు కూడా దన్యవాదాలు తెలియజేశారు. కానీ సానుకూల స్పందనలు కాదు ఉద్యమకారుల హామీలపై స్పష్టమైన ప్రకటన చేసి కార్యాచరణ ప్రారంభించే వరకు ఈ రిలే నిరాహార దీక్షలు రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా జరుగుతాయని ప్రకటించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు డిల్లీ నుండి వీడియో కాల్ ద్వారా ఈ నిరాహార దీక్షకు తన సంగీభావం తెలిపారు. టియుజేఏసీ, టిపీఎస్ ఉద్యమకారులు కూడా హాజరై ఈ దీక్షకు మద్దతు తెలిపారు.దయానంద్, పుట్నాల కృష్ణ మంద శోభన్ బాబు, డోలి సుధీర్, మొకాటి రాంబాబు, కొంతం యాదిరెడ్డి, దొమ్మటి కిరణ్ కుమార్ రావు, రాజుగౌడ్, లక్ష్మణ్ యాదవ్, జగన్ యాదవ్, జ్యోతి, నస్రీన్ సుల్తానా,జ్యోతి రెడ్డి,నాగ జ్యోతి, శ్యామల, తెలంగాణ నలుమూలల నుండి వివిధ సంఘాల నాయకులు, నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## సీ స్ బి.బ్యాంకు నూతన శాఖను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /6/** సికింద్రాబాద్ ఈస్ట్ మారేడ్ పల్లి లో సీ స్ బి బ్యాంకు నూతన శాఖను బ్యాంకు యాజమాన్యం ఏర్పాటు చేసింది. బ్యాంకు యాజమాన్యం ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం ముఖ్య అతిథిగా హాజరై నూతన శాఖను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభోత్సవం చేసి యాజమాన్యానికి, బ్యాంకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపి, కస్టమర్లకు నాణ్యమైన సేవలతో పాటు, తోడ్పాటు అందించి కస్టమర్ల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు జోనల్ హెడ్ రవి, క్లస్టర్ హెడ్ శ్రీనివాస్, మేనేజర్లు జ్యోత్స్న, శ్యామ్ సుందర్ తదితరులు ఉన్నారు

## నేడు తూప్రాన్ కు మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల సమావేశానికి మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు 6 వ తేదీన మంగళవారం ప్రధాన అతిథిగా విచ్చేయనున్నారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటలకు తూప్రాన్ లోని మమతా ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు,ఈ సందర్భంలో మాజీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, కౌన్సిలర్ గా నిలబడాలనుకుంటున్న అభ్యర్థులు మరియు పార్టీ కార్యకర్తలు, బిజెపి అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తూప్రాన్ బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు భూమన్న గారి జానకిరామ్ గౌడ్ కోరారు.

## నాగారం లో అన్ని కాలనీ లో జి హెచ్ఎంసి మాదిరిగానే 20,000 వేల లీటర్ల నీటినీ ఉచితంగా సరఫరా చేయాలి

**- మాజీ చైర్మన్ చంద్రారెడ్డి**

**- నీటి సరఫరాలో పలు సమస్యలు పరిష్కరించాలి**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి గారిని, జిహెచ్ఎంసి పరిధి డివిజన్ 5 నాగారం లోని సుమారు 180 కాలనీల నీటి సమస్యపై ఫిర్యాదు చేయడం జరిగింది. నాగారంలోని పలు కాలనీలో ఎదుర్కొంటున్న నీటి భారీ సమస్యలను ప్రస్తావించడం జరిగింది . అలాగే జిహెచ్ఎంసిలో 20,000/ లీటర్లు వరకు ఉచితంగా నీటి సరఫరా చేస్తున్నారు. అలాగే అమలు చేయాలని, మరియు కాలనీలో నీటి పైపులు లీకేజ్ మరియు నీటి పైపులు లేని కాలనీలాకు కొత్త పైపులు వేసి కలెక్షన్ ఇవ్వగలరని విన్నవించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కౌకుట్ల చంద్ర రెడ్డి మాజీ చైర్మన్ నాగారం., బీజ్జా శ్రీనివాస్ గౌడ్ ఎక్స్ కౌన్సిలర్, నక్క కిషోర్ గౌడ్, జూపల్లి నరసింహ, సురవి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర సందర్భంగా గురువుల ఆశీర్వాదం తీసుకున్న అనిమిశెట్టి జయప్రకాశ్

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంనూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం మాజీ ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాశ్ ఆదివారం గురువుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఆయన శ్రీశ్రీశ్రీ 108 సోమయ్య అప్ప బిచ్కుంద, శ్రీశ్రీశ్రీ 108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి ధనసిరి, శ్రీశ్రీశ్రీ అవధూత గిరి మహారాజు బర్దిపూర్ గార్లను దర్శించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం స్వామీజీలు మాట్లాడుతూనూతనసంవత్సరంలో ప్రజలందరూ పాడి పంటలతోఆయురారోగ్యాలతోసుభిక్షంగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం మాజీ ప్రధాన కార్యదర్శి



అనిమిశెట్టి జయప్రకాశ్‌తో పాటు, జరా సంఘం కేతిక



సంగమేశ్వర ఆలయ పూజారి వీరు సంగయ్య స్వామి మరియు స్వామి భక్తులు పాల్గొన్నారు.

# వెల్టూరు గ్రామం టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలం పట్టణ పరిధిలో గల వెల్టూర్. గ్రామం నుండి అలాగే ముబారక్పూర్ గ్రామం నుండి. మాచిరెడ్డిపల్లి గ్రామం నుండి సర్పంచులు. ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు కార్యకర్తలు కాంగ్రెస్లో భారీగా చేరికలు జరిగాయి. వెల్టూర్ గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తొంటరాజు సుమారు 30 సంవత్సరాలు నుండి కష్టపడుతూ కార్యకర్త నుండి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా శ్రమించి కష్టపడి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వెనకాల ఉండి వారు చెప్పిన విధంగా అడుగుజాడల్లో నడుచుకుంటూ వెళ్లడం జరిగింది ఇప్పుడు మాకు టిఆర్ఎస్ పార్టీ అవసరం లేదు అని తొంటరాజు. పబ్బతి రత్నాకర్ రెడ్డి. కొత్తగా డి సురేష్. వార్డు మెంబర్ సుందర్. నవీన్. గడ్డమీది నవీన్. చోటు. మన్నె ఈశ్వర్. పబ్బతి



సురేందర్ రెడ్డి. తొంట సామెల్. కొత్తగాడి ప్రభు. బాలయ్య. రవి రాజ్. సీనియర్ నాయకులు కార్యకర్తలు సుమారు 600కు పైగా బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం జరిగింది. అలాగే ముబారక్పూర్ గ్రామం నుండి సుమారు 300 మంది



చేరిక లో జరిగాయి వీరిని టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి వారు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు

# ముగిసిన బ్లాక్ స్థాయి మై భారత్ ఈక్రీడోత్సవాలు

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి, జిల్లా సదాశివపేట మరియు ఎన్.ఎస్.ఎస్. కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన బ్లాక్ లెవెల్ క్రీడోత్సవాలు ముగిశాయని తారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ మరియు మై భారత్ సంగారెడ్డి ప్రోగ్రాం అధికారులు రంజిత్ రెడ్డి ,కిరణ్ కుమార్ లు సంయుక్త ప్రకటనలో తెలిపారు.విద్యార్థులు మరియు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి, క్రీడల పట్ల అవగాహనను పెంపొందించాలని ఉద్దేశంతో మై భారత్ సంగారెడ్డి, తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ వి భాగాల సహకారాన్ని తీసుకొని బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ నిర్వహించడం జరిగింది అని తెలిపినారు. ఈ గేమ్స్ లో బాలురకు వాలీబాల్, బాలికలకు కబడ్డీ నిన్న నిర్వహించడం జరిగిందని, ఈరోజు 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందాలను నిర్వహించడం



జరిగిందని తెలిపినారు. క్రీడలు వ్యక్తులలో మానసిక ఉల్లాసముతో పాటు శారీరక వికాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో వచ్చిన టీములు జిల్లా



స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. అధికారులు, కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి








**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో కళాశాల కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ మరియు ఎన్.ఎస్.ఎస్. విభాగాల సహకారముతో బ్లాక్ లెవెల్ క్రీడోత్సవాలను నిర్వహిం చడం జరిగిందని ఎన్నెస్సెస్ అధికారి రంజిత్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి కిరణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ నిర్మల ఒక సంయుక్త ప్రకటనలో తెలిపినా రు. యువతలో క్రీడల పట్ల అవగాహనను పెంచడానికి, అదే విధంగా మానసిక ఆరోగ్యముతో పాటు శారీరక దారుణ్యాన్ని దారుణ్యాన్ని పెంపొందించడానికి ఎన్నెస్సెస్ ఆధ్వర్యంలో కళాశాలలో బాలురకు వాలీబాల్, బాలికలకు కబడి, వంద మీటర్లు మరియు 200 మీటర్ల పరుగు పందెము బాలికలకు, 400 మీటర్ల పరుగు పందెం బాలురకు, బాల్ బ్యాట్మెంటన్ బాలికలు మరియు బాలురకు నిర్వహించడం జరిగిందని తెలిపినారు. క్రీడల వల్ల మానసిక ఉత్సాహము పెరుగుతుందని, శారీరిక వికాసము జరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎన్నెస్సెస్ యువతరానికై బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నదని, దీనికి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ పూర్తి సహకారాన్ని అందించడం ఆనందంగా ఉందని ఎన్నెస్సెస్ అధికారులు తెలిపినారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల మాట్లాడుతూ ఇటువంటి క్రీడలు విద్యార్థులలో మానసిక సామర్థ్యముతో పాటు శారీరిక సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ అశ్విని, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్, కళాశాల స్పోర్ట్స్ కమిటీ మెంబర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణంలోని ఉజ్వల కాలేజ్ టాలెంట్ టెస్ట్ మొదటి స్థానం పదవ తరగతి విద్యార్థి

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఉజ్వల కాలేజ్ టాలెంట్ టెస్ట్ 20 25. ఈరోజు జనవరి 3 -20 26 నాడు వెల్టూర్.గ్రామానికి వచ్చి ఉజ్వల కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఈ విధంగా తెలియపరచడం జరిగింది.ఉజ్వల టెస్ట్ సదాశివపేట యందు తమ కళాశాలలో నిర్వహించడం జరిగింది. సదాశివపేట మండలం నుండి వివిధ పాఠశాలల విద్యార్థులు అందరూ పాల్గొన్నారు జెడ్ పి హెచ్ ఎస్ . వెల్టూర్ పాఠశాల నుండి 8 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. టాలెంట్ టెస్ట్ యందు మొదటి స్థానంలో పదవ తరగతి విద్యార్థిని మన్నే సాయి శృతి. రెండవ స్థానంలో తొంట శ్రావణ్. రావడం జరిగింది ఇట్టి విషయమును ఉజ్వల కళాశాల ప్రిన్సిపల్



శ్రీనివాస్ గారు పాఠశాలకు వచ్చి మొదటి స్థానంలో వచ్చిన వారికి ఫ్రీ సెల్ నో ఫీజు రెండవ స్థానంలో వచ్చిన వారికి 50 శాతం ఫ్రీ తీసుకోవడం జరుగుతుందన్నారు ఇట్టి కార్యక్రమంలో



జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల. పాల్గొనడం జరిగింది.

# ఘట్కేసర్ సర్కిల్‌లో డి సి భాస్కర్ రెడ్డి కి,సన్మాన కార్యక్రమం

**మేడ్చల్ జిల్లా :** ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి మేడం ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ భాస్కర్ ని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్ ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ భాస్కర్ సేవలను వక్తలు ప్రశంసించారు. నాగారం లో కమీషనర్ గా తన విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన కొత్త బాధ్యతల్లో మరింత విజయవంతం కావాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొని భాస్కర్ కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.





# ఐదు యేండ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్లాట్లకై అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతి పత్రం అందించినా

**- బక్కని కుమార్ - జె కే**

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు / ఓపెన్ ప్లాట్లు / ఇందిరమ్మ ఇండ్లు (పక్కా గృహాలు) కొరకు శాశ్వత పరిష్కారం కొరకు ఐదు యేండ్లుగా పోరాడుతున్న పేదల కోసం చీర్యాల గ్రామ కన్టెస్టెడ్ సర్పంచ్ బక్కని కుమార్ - జె కే వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఐదు సంవత్సరాలనుండి పోరాతున్న పేదల డబుల్ బెడ్ రూం సమస్యను గుర్తుపట్టిన విజయేందర్ రెడ్డి వెంటనే పి డి హౌసింగ్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్ ని పరిష్కారం కోసం చర్చించడం జరిగింది. అయితే ఓపెన్ ప్లాట్లు లేదా ఏల్ 2 స్కీమ్ కింద మొదటి ప్రాధాన్యతగా ఐదేళ్లుగా పోరాడుతున్న 21 మంది బాధితులకు మనము ఏవిధంగా సహాయం చేయగలము అని కీసర ఎమ్మార్వో కి ఈ ఫైల్ను ఫార్వర్డ్ చేయడం జరిగింది. కావున గత ఐదు యేండ్లుగా పోరాడుతున్న 21మంది బాధితులు అందరూ ధైర్యంగా ఉండవలసిందిగా కోరడం జరిగింది.



# అక్రమ గోదాం పై చర్యలు తీసుకోవాలి:మల్లెల వెంకటేష్, వి రంగయ్య

**- ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు**

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**

పూడూరు– కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని గోసాయిగూడలోని సర్వేనెంబర్ 20లో అక్రమంగా నిర్మించిన గోదాం పై చర్యలు తీసుకోవాలని పూడూరు గ్రామానికి చెందిన మల్లెల వెంకటేష్ మున్సిపాలిటీ అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ సుదాన్షు కు గ్రామస్తులతో కలసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. గోసాయిగూడ గ్రామంలోని సర్వేనెంబర్ 20లో అక్రమ గోదాం నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ముడి రసాయనాలను డంపు చేసి వాటిని రసాయన డ్రమ్ములలో మార్చే వ్యాపారం చేస్తున్నాడని తెలిపాడు. రసాయనాలను డంపు చేయడం వల్ల తీవ్రమైన దుర్వాసన వస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల చుట్టుపక్కల ఉన్న గాలి కలుషితం అవుతుందని ఆరోపించారు. అనుకోకుండా పేలుడు సంభవిస్తే దానిని ఆపడానికి తగిన చర్యలు తీసుకోలేదని, చట్ట విరుద్ధ నిర్మాణంతో పాటు పర్యావరణ నిబంధనల ఉల్లంఘన పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ గోదాంకు వెళ్లడానికి రహదారి లేదని,మండల సర్వేయర్ నుండి చట్ట విరుద్ధంగా స్థల స్కెచ్ ను పొందారని ఆరోపణలు చేశారు. ఏదైనా వాణిజ్య గోదాము నిర్మాణానికి 40 ఫీట్ల వెడల్పు గల రహదారి ఉండాలని నిబంధన ఉందని, చట్ట విరుద్ధ నిర్మాణం చేసిన గోదాంకు రహదారి లేదని, ఈ విషయంపై గతంలో మున్సిపల్ అధికారులకు,జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండ పోయిందని వాపోయారు. ఈ విషయంపై తాము హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని దీంతో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపించాలని మల్లెల వెంకటేష్ మరియు రంగయ్య గారు డిప్యూటీ కమిషనర్ ను కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో వెంకటేష్ వి. రంగయ్య, వి. శ్రీధర్, గ్రామస్తులు జీ.సత్యనారాయణ రెడ్డి,మల్లెల శ్రీశైలం,నిమ్మల కృష్ణ యాదవ్,యాటవెల్లి రాజశేఖర్ రెడ్డి,జీ.అనంత్ రెడ్డి,కుమార్ యాదవ్,నాగేశ్వర్ రావు,మల్లెల రమేష్ లు ఉన్నారు.



# తప్పులతడకగా మారిన తూప్రాన్ ఓటర్ల జాబితా

**- మున్సిపల్ అధికారులను ప్రశ్నించిన మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సతీష్ చారి**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ మున్సిపల్ పట్టణ ఓటర్ల జాబితా వార్డుల వారీగా పూర్తిగా గందరగోళంగా ఉందని, వివిధ గ్రామాల ఓటర్లను మున్సిపల్ లో చేర్చారని, గజ్వెల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వారివి కూడా తూప్రాన్ మున్సిపల్ లో నమోదు అయ్యాయని ఓటర్ల జాబితా మునుపటి కన్నా ఓటర్ లు ఎక్కువగా పెరగటం పై సందేహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు పూర్తిగా వార్డుల వారీగా పునః పరిశీలన చేయాల్సిందేనని నిలదీశారు,ఒక వార్డులో ఉండాలసిన ఓటర్లు ఇంకో వార్డులో కలిపారని వాపోయారు. కొందరి నాయకుల దిశా నిర్దేశం ప్రకారమే ఓటర్ల జాబితా గల్లంతు చేసారని, వార్డులో ఓటర్లు పెరగటం మరో సందేహంగా ఉందనిఅధికారులకను మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారీ ప్రశ్నిశీచనని తెలిపారు, ఇప్పటికయినా అధికారులు ప్రజల పిర్యాదుల మేరకు పూర్తిగా పునః పరిశీలన చేసి వార్డులో ఓటర్ల నమోదు క్షణ్ణంగ నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు.



# త్రాగునీరు పారిశుద్ధ్యనికి మొదటి ప్రాధాన్యత



**వాస్తవ తెలంగాణ న్యూస్** పుల్కల్, రిపోర్టర్ రవికుమార్, సర్పంచ్ విజేందర్ రెడ్డి గ్రామంలో తాగునీరు పారిశుద్ధ్యనికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సర్పంచ్ విజేందర్ రెడ్డి అన్నారు పుల్కల్ మండలంలోని ఇసోజిపేట లో సోమవారం గ్రామపంచాయతీ సభ్యుల మొదటి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వార్డులో త్రాగునీరు ప్రతి ఇంటికి అందేలా చూసే బాధ్యత ఆయా వాడు సభ్యులదేనని ఆయన అన్నారు. సర్పంచ్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై నమ్మకంతో గెలిపించాలని దానికి గ్రామ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి నెరవేర్చేలా అందరూ కృషి చేయాలన్నారు మొదట గ్రామంలో ఏఏ సమస్యలు ఉన్నాయి ఆయా వార్డు సభ్యులు గుర్తించాలన్నారు సమస్యలను ఒకటి తర్వాత ఒకటి నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సభ్యులకు సూచించారు వార్డుల్లో ఎలాంటి సమస్యలు ఉన్న ఆయా వార్డు సభ్యులే బాధ్యత తీసుకోవాలని కోరారు ప్రస్తుతం గ్రామంలో కొందరికి త్రాగునీరు అందడం లేదని వాటిని త్వరలోనే పూర్తి చేసేందుకు ప్రణాళికలను తయారు చేస్తున్నామన్నారు విధి దీపాలు మురికి కాలువలు శుభ్రత గ్రామంలో పచ్చదనం రోడ్లు పంట పొలాలకు వెళ్లే రహదారులు ఇలా ఒక్కొక్క పనులను దశలవారీగా చేసేందుకు అందరం కృషి చేయాలని గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలు కూడా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బేగరి రవికుమార్ వార్డు సభ్యులు పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ ఉన్నారు

# మున్సిపల్ ఓటర్ లిస్ట్ లో అవకతవకలు ఉన్నాయి వాటిని సరిచేయండి

**- మున్సిపల్ బిజెపి నాయకులు.**

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**

శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం వివిధ పార్టీల నాయకులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. స్థానిక బిజెపి నాయకులు ఓటర్ లిస్టులో చాలా ఉన్నాయి అని వాటిని సరిచేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకర్ పల్లి లో ఎస్ ఐ ఆర్ ను కచ్చితంగా పాటించాలన్నారు. ఎటువంటి పైరవీలు లేకుండా అమలుపరచాలని తెలిపారు, రోహింగాలు, ఇతర ప్రాంతాల నుంచి అనుమాస్పదంగా వచ్చిన వారిని గుర్తించి, తగిన చర్య తీసుకోవాలని చెప్పారు ఈ సమావేశంలో, బిజేపి జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్న, బిజేపి మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రేడ్డి, ఉపాధ్యక్షులు దండు రాంమోహన్ , శ్రీకాంత్ రేడ్డి, ప్రధానా కార్యదర్శి వేంకటేశ్, మాజీ మున్సిపల్ బిజేపి అధ్యక్షులు బిర్ల సురేష్, బిజేవైఎమ్ నాయకులు వీరేందర్ , కిసాన్ మ్పేర్చా నాయకులు మాశేట్టి పాండు, బిజేపి మైనారిటీ నాయకులు రషిధ్ ఖాన్ పాల్గొన్నారు.



# జవహర్ నాగర్ ను సర్కిల్ గా మార్చాలి. కీసర సర్కిల్ గా సరికాదు



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి జోన్లో జవహర్ నగర్ ను, జవహర్ నగర్ సర్కిల్ గా చేయాలని బీజేపీ నాయకులు రంగుల శంకర్ తెలియచేశారు. ఒకవేళ కీసర సర్కిల్ అని పేరు ఉన్న కానీ సర్కిల్ ఆఫీస్ మాత్రం జవహర్ నగర్ లో పెట్టాలని జిహెచ్ఎంసి అధికారులకు ఉన్నత అధికారులకు తెలిపారు. జవహర్ నగర్ ను రెండు డివిజన్లుగా అంటే చంద్రపురి కాలని డివిజన్ గా మరియు జవహర్ డివిజన్ గా చేసి జిహెచ్ఎంసి లో కలపడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ జవహర్ నగర్ మున్సిపల్ ఆఫీస్ లేకుండా ప్రతి ఒక్క సమస్యకు అంటే డెత్ సర్టిఫిట్ గాని, బర్త్ సర్టిఫిట్ గాని, ఇంటి టాక్స్ పేరు మార్పిడే గాని, షాప్ లైసెనే గాని,ఇలాంటి అనేక సమస్యలకు మనము కీసరకు సర్కిల్ ఆఫీస్ కీ వెళ్లి అంటే దాదాపు 20 కిలోమీటర్లు దూరం వెళ్లి కంప్లైంట్ లేదా అప్లై చేయాల్సి ఉంటుంది. దాదాపు 3 లక్షల మంది జనాభా జవహర్ నగర్ లో నివసిస్తున్నారు. అధిక సమస్యలు ,అభివృద్ధి పనులు అనేటివి జవహర్ నగర్ నుండే ప్రారంభమవుతాయి. మల్కాజ్గిరి జోన్ లో కీసర డివిజన్,చంద్రపురి కాలనీ డివిజన్, జవహర్ నగర్ డివిజన్ యాప్రాల్ డివిజన్, దమ్మాయిగూ డివిజన్, షామీర్పేట్ డివిజన్ ఉన్నాయి. ఇవన్నీటికి సెంటర్ జవహర్ నగర్ కావున అన్ని డివిజన్లకు సెంటర్ మరియు అత్యధిక జనాభా ఉన్న జవహర్ నగర్ లో జవహర్ నగర్ సర్కిల్ గా పెట్టాలని మా యొక్క ప్రార్ధన మరియు డిమాండ్ చేస్తున్నాం. దీనిపై జవహర్ నగర్ లోని అన్ని పార్టీల వాళ్ళు అన్ని సంఘాల వారు ఏకమై మన జవహర్ నగర్ను సర్కిల్ ఆఫీస్ గా ప్రకటించే వరకు పోరాటం చేస్తామని జవహర్ నాగర్ బీజేపీ నాయకులు రంగుల శంకర్ హెచ్చరించారు.

# శంకర్ పల్లి మున్సిపల్ ఆఫీసులో వివిధ పార్టీల నాయకుల సమావేశం

**- సమావేశంలో ఓటర్ల లిస్టులో అవకతకులు ఉన్నాయని ఫిర్యాదు చేసిన బి ఆర్ ఎస్ నాయకులు.**

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**

సోమవారం శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొని, శంకర్ పల్లి మునిసిపాలిటీ రంగారెడ్డి జిల్లా వారు జనవరి 1–2026 న విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మృతి చెందిన వ్యక్తుల పేర్లు, ఒకే వ్యక్తికి రెండుసార్లు నమోదు అయిన పేర్లు, అలాగే శంకర్‌పల్లి మునిసిపాలిటీ పరిధిలో నివసించని వారి పేర్లు ఉన్నాయని, ఇవి ఎన్నికల న్యాయసమ్మతతపై సందేహాలు కలిగిస్తున్నాయని, వెంటనే తగు చర్యలు తీసుకుని ఓటరు జాబితా సవరించి, పారదర్శకమైన జాబితాను సిద్ధం చేయాలని కోరారు. స్థానికంగా పలుమార్లు తనిఖీ చేసినప్పటికీ ఈ తప్పులు ఇంకా సరిచేయలేదని మృతుల ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, బయటి వారి ఓట్లు దుర్వినియోగానికి పాల్పడే అవకాశం ఉండి, నిజమైన ఓటర్ల హక్కులకు నష్టం కలిగింస్తాయని పేర్కొన్నారు. కేవలం 7 వ వార్డు పరిధిలో నే సుమారు 150 అనధికార ఓట్లు ఉన్నాయని, మొత్తం మున్సిపల్ వార్డుల్లో ఇలాంటి ఓట్లు గణనీయంగా ఉన్నాయని వాటి వల్ల ప్రజాస్వామ్య ప్రయోజనాలు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, తగు చర్యలు తీసుకుని సత్వరమే సమస్య వరిష్కారించకపోతే న్యాయంపోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం బి ఆర్ ఎస్ నాయకులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పార్శి బాలక్రిష్ణ, మాజీ సర్పంచ్ శ్రీధర్, అడ్వకేట్ ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా, డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయండి

**- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశం**



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో సత్వరమే పార్టీ జిల్లా, డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించారు.జీహెచ్ఎంసీ, మున్సిపల్ ఎన్నికల కంటే ముందే పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కమిటీల నిర్మాణంతోనే ఇది సాధ్యం అవుతుందన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ,కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సోమవారం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ జిల్లాలో పార్టీ నిర్మాణం, డివిజన్ స్థాయిలో కమిటీ ఏర్పాటు, ఇతర అంశాల గురించి చర్చించారు

# సకలంలో స్పందించినా ముప్పు శ్రీనివాస్ రెడ్డి

**- కృతజ్ఞతలు తెలిపినా కాలనీ వాసులు..**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ జిహెచ్ఎంసి పరిధి ఐపీడబ్ల్యూఎస్ కాలనీలో రెండు బోర్లు రిపేర్ అవడం తో కాలనీలో నీటి సమస్య ఉందని కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ నాగారం డివిజన్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి కి తెలియజేశారు. వెంటనే స్పందించినా ముప్పు శ్రీనివాస్ రెడ్డి సొంత డబ్బులతో రెండు వాటర్ ట్యాంకర్లు కాలనీకి పంపించి నీటి సరఫరా చేయించారు.ముప్పు శ్రీనివాసరెడ్డి కాలనీ వాసులు సకలం లో స్పందించి అవసరం తీర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి : సీనియర్ సివిల్ జడ్జి సురేశ్

**కోదాడ 05 :** రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి_.సురేశ్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రతా దినోత్సవ సందర్భంగా కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర న్యాయ సేవాధి కార సంస్థ పిలుపు మేరకు రోడ్డు సురక్ష అభియాన్‌లో భాగంగా రోడ్డు భద్రత, చట్టపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రోడ్డు సేఫ్టీ పద్ధతులు పాటించాలన్నారు. రహదారికి ఎడమ వైపున డ్రైవ్ చేయాలని, మద్యం సేవించి గాని, ట్రిపుల్ రైడ్ గాని చేయరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి_.భవ్య, 1వ, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఎండీ.ఉమర్, ఎస్డీ జాకీయా సుల్తానా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సీహెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కోదూరు వెంకటేశ్వరరావు, చలం,గట్ల నర్సింహారావు, ఎస్‌కే.రహీం, పాషా, బండి వీరభద్రరావు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గంట సత్యనారాయణ, కోర్టు, పోలీసు సిబ్బంది, మండల లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది మౌనిక, ఫర్వీన్, శైలజ, వాలంటీర్లు మజార్, సైదమ్మ, విజయరావు, కోటయ్య పాల్గొన్నారు.

# ఇల్లెందు మున్సిపాలిటీ ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

**ఇల్లెందు, జనవరి 05 :** ఇల్లెందు మున్సిపాలిటీ పరిధి ఓటఅబశ్రీశ్రీరు జాబితాపై వార్డుల వారీగా ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని మున్సి పాలిటీ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఇల్లెందు మున్సిపా లిటీ కార్యాలయంలో నిర్వహించిన అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పురపాలక ఎలక్షన్ కోసం ఈ నెల 1వ తేదీన ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహిం చినట్లు తెలిపారు. వార్డుల వారీగా ఓటర్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 9వ తేదీలోపు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచిం చారు. సఅనంతఅబశ్రీశ్రీరం మళ్లీ నూతన లిస్ట్ ప్రకట ిస్తామని, కావున స్థానిక నాయకులందరూ గమనించాలని సహకరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్ రెండో స్థానానికి చైనా

**ఆదిలాబాద్ జిల్లా :** రైతు సమస్యలు పరిష్కరించకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధం. కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల గురించి పట్టింపు లేదని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బాటలోనే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా నడుస్తు న్నారని అన్నారు. రంగు మారిన సోయాబీన్ కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు సోమవారం నాడు కలెక్టరేట్‌ను ముట్టడించారు.

# చిన్న శంకర్ పల్లి లోని శ్రీ భ్రమరాంబ, కేతమ్మ, మల్లికార్జున స్వామి, శ్రీ కామరాతి బీరప్ప దేవాలయ పంచమ వార్షికోత్సవాలు.





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్ పల్లి లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతమ్మ, శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి, మరియు శ్రీశ్రీశ్రీ కామరాతి బీరప్ప దేవాలయ పంచమ వార్షికోత్సవ ఉత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి ఆరవ తేదీ వరకు జరుగుతున్నాయి. సోమవారం బీరప్ప కామ రాతి స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అంతకుముందు బోనాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భోజన వితరణ జరిగింది. మంగళవారం కూడా కొండపోచమ్మ బోనాల ఊరేగింపు ఉంటుందని దేవాలయ నిర్వాహకులు తెలిపారు. భోజన వితరణ కార్యక్రమం కూడా ఉంటుందని చెప్పారు. కాగా ఈ మూడు రోజుల వార్షికోత్సవ మహోత్సవంలో మొదటి భోజన వితరణ బొమ్మనగారి జయశ్రీ జైపాల్( జైలు) నిర్వహించగా, రెండవ రోజు చిన్న శంకర్ పల్లి ప్రజల సహకారంతో సోమవారం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు వేల సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శంకర్ పల్లి మున్సిపాలిటీలో రెండో సారి గులాబీ జెండా ఎగురవేద్దాం

**- పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
బలమైన నాయకత్వం, క్యాడర్, ప్రజా బలం ఉన్న శంకర్ పల్లి మున్సిపాలిటీలో రానున్న మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పెట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. శంకర్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం వైభవ్ కన్వేషన్ లో జరిగింది. మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాల అమలు చేయలేదన్నారు. మున్సిపాలిటీ లలో అనేక సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారంలో ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపటం లేదన్నారు. శంకర్ పల్లి మునిసిపల్ పరిధిలో రోడ్లు అద్వానంగా తయారు అయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపే ధ్యే?యంగా ముందుకు సాగాలన్నారు. వార్డుల వారిగా పార్టీనీ బలోపేతం చేయాలనీ సూచించారు. త్వరలో మునిసిపల్ పరిధిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కే నారాయణ, మాజీ ఎంపీపీలు గోవర్ధన్ రెడ్డి, నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బిసొల్లా శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ ప్రభు గౌడ్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పార్శి బాల కృష్ణ, ఏజాస్, వేణుగోపాల్ రెడ్డి, శంకర్, పాల్గొన్నారు

# మెదక్ జిల్లా సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడిగా సబ్బని వెంకటేష్ ఏకగ్రీవ ఎన్నిక

**- మైనంపల్లికి. మహిపాల్ రెడ్డికి. ప్రత్యేక కృతజ్ఞతలు.**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మెదక్ జిల్లా సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షుడిగా తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సబ్బని వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సబ్బని వెంకటేష్ మాట్లాడుతూ, సర్పంచ్‌ల ఫోరం మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, అలాగే ఘనపూర్ గ్రామ సర్పంచ్‌గా తనపై ప్రజలు పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలిచి ఉత్తమ సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. తనపై ఎంతో నమ్మకంతో జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కి, చిటుకుల మహిపాల్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గడ్డి వెంకటేష్ యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి,గడ్డి వెంకటేష్ యాదవ్,లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సబ్బని వెంకటేష్‌ను అభినందించారు..

# బతుకమ్మ, దసరా పండుగలకూ టోల్ మినహాయించాలి



**హైదరాబాద్ :** సంక్రాంతి పండుగకు ఏపీకి వెళ్లే ప్రయాణికుల రద్దీ దృష్ట్యా టోల్ గేట్ల వద్ద ఫీజు మినహా యించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల కేంద్రానికి లేఖ రాసిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ స్పందిం చారు. దసరా, బతుకమ్మ పండుగ సమయంలో ట్రాఫిక్ కష్టాలు మీకు కనిపించ లేదా అని ఆయన్ను ప్రశ్నించారు. దసరా, బతుకమ్మ పండుగలకు కూడా టోల్ మినహాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని అన్ని టోల్ గేట్ల దగ్గర కూడా మినహాయింపు ఇవ్వాలని అన్నారు.సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని దేశపతి శ్రీనివాస్ తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి, వివక్షతో వ్యవహరిస్తుందని ఆరోపించారు. సంక్రాంతి పండుగకు ఏపీకి వెళ్లే ప్రయాణికులకు టోల్ మినహాయింపు ఇవ్వాలని రాసినట్లుగానే.. తెలంగాణలో కూడా టోల్ మినహాయింపుపై కేంద్రానికి లేఖ రాయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సూచించారు. సంక్రాంతి పండుగకు ఆంధ్రాకు వెళ్లే ప్రయాణికులకు పంతంగి, కొర్లపహాడ్ దగ్గర టోల్ మినహాయింపు ఇస్తున్నారని తెలిపారు. ఏపీలోని చిల్లకల్లు టోల్‌ప్లాజా దగ్గర కూడా వసూళ్లు ఆపాలని దేశపతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చిల్లకల్లు టోల్ డబ్బులను కూడా తెలంగాణ ఖజానా నుంచే చెల్లిస్తారా.. అనే విషయాన్ని స్పష్టంచేయాలన్నారు.ఆంధ్రాకు వెళ్లే రూట్‌లో టోల్ మినహాయింపు ఇచ్చినట్లే రాయలసీమకు వెళ్లే రూట్లలో ఎందుకు టోల్ మినహాయించలేదని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. తెలంగాణ పండుగలకు కూడా టోల్ మినహాయించాలని డిమాండ్ చేశారు. దసరా, బతుకమ్మ పండుగల సమయంలో మీకు ట్రాఫిక్ కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాకుండా, అందర్నీ సమానంగా చూడాలని సూచించారు.

# పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి అవకాశాలు: నాగబాబు



**అమరావతి, జనవరి 05:** పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి అవకాశాలు వస్తాయని జనసేన ఎమ్మెల్సీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి_. నాగబాబు స్పష్టం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్ఆర్ఐ జనసేన శ్రేణులతో నాగబాబు వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టిన గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అని అభివర్ణించారు.రాష్ట్రంలో 24వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖను పవన్ కల్యాణ్.. మొదటి స్థానంలోకి తీసుకు వచ్చారని వివరించారు. కూటమి కలకాలం కలిసి ఉండాలని ప్రజలు భావిస్తు?న్నారని తెలిపారు. అందరం కలిసిమెలిసి రాష్ట్రాభివృద్ధి కోసం పని చేద్దామంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు పిలుపునిచ్చారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయి



భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఞ320 ట్రయల్ ఫ్లైట్ రన్‌వే, నావిగేషన్, సిగ్నలింగ్ వ్యవస్థల పనితీరును పరీక్షించేందుకు నిర్వహించారు.పనులు తుది దశలో3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో విమానాశ్రయ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహా పలువురు అధికారులు ప్రయాణించారు.నారా లోకేశ్ స్పందనఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, 2014ఉ19 ఎన్డీఏ హయాంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయి అని పేర్కొన్నారు. అలాగే ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఉందని వెల్లడించారు. ప్రాజెక్టు వివరాలుసుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో, జీఎంఆర్ సంస్థ పీపీపీ విధానంలో ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా రూపకల్పన చేశారు. వచ్చే 4ఉ5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాల కోలాహలం

## 5 రోజుల్లో 3.74 లక్షల మందికి శ్రీవారి దర్శనం!



**తిరుమల:** కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. అత్యంత పవిత్రమైన వైకుంఠ ద్వార దర్శనాలు శ్రీవారి ఆలయంలో వైభవంగా కొనసాగుతున్నాయి. గత ఐదు రోజుల్లోనే సుమారు 3.74 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. నేడు ఆరో రోజు కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠ ద్వారం గుండా స్వామిని దర్శించుకోవడం పుణ్యప్రదమని భావించి, దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివస్తున్నారు.సాధారణంగా వైకుంఠ ద్వార దర్శనాలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి. అయితే, టోకెన్లు లేని భక్తులను కూడా అనుమతించడంతో క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. చలిని కూడా లెక్కచేయకుండా భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, గంటల తరబడి వేచి ఉండే వారికి అన్నప్రసాదాలు, పాలు, తాగునీరు వంటి సదుపాయాలను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.మరోవైపు, తిరుమలలో నేడు ఒక విశిష్ట ఉత్సవం జరగనుంది. సాయంత్రం శ్రీవారి ఆలయంలో వార్షిక 'ప్రణయ కలహ మహో త్సవం' నిర్వహించనున్నారు. స్వామివారు, అమ్మవార్ల మధ్య జరిగే ఈ చమత్కారభరితమైన ఉత్సవా న్ని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. ఇక నిన్న ఒక్కరోజే 88,662 మంది భక్తులు స్వామిని దర్శించుకోగా, 24,417 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కానుకల ద్వారా నిన్న ఒక్కరోజే హుండీ ఆదాయం రూ. 5.05 కోట్లు రావడం విశేషం.

# అమెరికాలో పాలకొల్లుకు చెందిన దంపతులు మృతి



**పాలకొల్లు :** అమెరికాలో ఉన్నత చదువులు చదువుకుంటూ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలతో స్థిరపడి ఉజ్వల భవిష్యత్తును వెతుక్కుంటున్న తెలుగు వారిని వరుస ప్రమాదాలు వెంటాడుతున్నాయి. మేరీల్యాండ్‌లో నిఖిత గోడిశాల హత్య ఉదంతం మరువక ముందే, వాషింగ్టన్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తెలుగు సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కొటికలపూడి కృష్ణ కిశోర్ (45), ఆయన భార్య ఆశ (40) ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం పశ్చిమ గోదావరి జిల్లాలో పెను విషాదాన్ని నింపింది.వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన కృష్ణ కిశోర్ గత పదేళ్లుగా అమెరికాలో స్థిరపడి తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పది రోజుల క్రితమే తమ స్వగ్రామమైన పాలకొల్లు వచ్చి, బంధుమిత్రులను కలిసి ఎంతో సంతోషంగా గడిపారు. తిరుగు ప్రయాణంలో దుబాయ్‌లో కొత్త ఏడాది వేడుకలను ఘనంగా జరుపుకున్న ఈ దంపతులు, అమెరికా చేరుకున్న కొద్ది రోజులకే కాలగర్భంలో కలిసిపోతారని ఎవరూ ఊహించలేదు. వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైన సమయంలో వారితో పాటు ఉన్న కుమార్తె, కుమారుడు తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు.ఇటీవల కాలంలో అమెరికాలో తెలుగువారిపై జరుగుతున్న దాడులు, వరుస ప్రమాదాలు ప్రవాస భారతీయులలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గత వారమే తెలంగాణకు చెందిన మేఘనారాణి, కడియాల భావన అనే ఇద్దరు యువతులు అలబామా హిల్స్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఇప్పుడు పాలకొల్లు దంపతుల మరణవార్త ఆ గాయాన్ని మరింత పెద్దది చేసింది. పది రోజుల క్రితం తమ కళ్లెదుట తిరిగిన కృష్ణ కిశోర్ దంపతులు ఇక లేరనే వార్తను పాలకొల్లు వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. విదేశాల్లో భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్న తరుణంలో, ఈ వరుస విషాదాలు తెలుగు లోగిళ్లలో తీవ్ర వేదనను మిగిల్చాయి.

# కోనసీమ జిల్లాలో గ్యాస్ లీక్‌పై సీఎం ఆరా



**అమరావతి, జనవరి 5:** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలోని మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.మంటలను వెంటనే అదుపులోకి వచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.గ్యాస్ లీక్.. భారీ మంటలుకాగా.. మంటల ధాటికి వందల కొబ్బరి చెట్లు తగలబడుతున్నాయి. అధికారుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్నారు ాచీ+ూ సిబ్బంది. ఓ ప్రైవేట్ సంస్థ గ్యాస్ నిక్షేపాల కోసం 10 రోజుల క్రితం పనులు ప్రారంభించినట్టు అధికారులు చెబుతున్నారు.గ్యాస్ ప్రమాద ంపై ఆరా తీశారు సీఎం చంద్రబాబు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే సమీపంలో ఉన్న ప్రజలను సురక్షత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. మరో వైపు గ్యాస్ లీక్ అవుతున్న నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల్లో జాగ్రత్తలు చెబుతూ అనౌన్స్‌మెంట్స్ చేస్తున్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమర్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేష్ కుమర్ ఆదేశించారు.

# అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో గ్యాస్ లీక్ ఎగసిపడుతున్న మంటలు



**అంబేద్కర్ కోనసీమ జిల్లా:** మలికిపురం మండలం ఇరుస ంమండలో ఓఎన్జీసీ పైపుఅబ్రీశ్రీలైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్జీసీ సిబ్బంది ఫైర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

# ఊహించని విధంగా ధాన్యం కొనుగోళ్లు ఇది ఓ చరిత్ర



**శ్రీకాకుళం, జనవరి 5:** ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ ఖరీఫ్‌లో 9 వేల 300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపే జమచేశామని చెప్పారు. ఇది ఎవరు ఊహించిన విధంగా చేశామని మంత్రి అన్నారు. క్షత్రస్థాయిలో రైతులకు ఒక భద్రత ఒక నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించిందన్నారు. రైతులు ధైర్యంగా ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్ముకోగలం అనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వంలో కల్పించామని తెలిపారు. రైస్ మిల్లర్స్ ఎవరైనా పొరపాట్లు చేస్తే ఖచ్చితంగా వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా ఆరు నెలలలోపు రైతాంగానికి డబ్బులు వేశారా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసి బకాయిలు వదిలేసి వెళ్ళిపోయేవారని విమర్శిం చారు. జగన్మోహన్ రెడ్డి చేసిన బకాయిలు 16 వందల 74 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి బకాయి ంలు తీర్చిందని తెలిపారు.క్షత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకో వాలని హితవుపలి కారు. గత వైసీపీ ప్రభుత్వ ంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండి పడ్డారు. కూట మి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నా రు. గతంలో 6 నెలలు, 9 నెల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్దాలు చెప్పుకుంటూ పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతకాక వ్యవస్థను దుర్మార్గంగా వారి స్వలాభం కోసం ఉపయోగిం చుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# రాయలసీమకు ద్రోహం చేసిందే జగన్ అచ్చెన్నాయుడు ఫైర్



**అమరావతి, జనవరి 5:** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు మం త్రి అచ్చెన్నాయుడు . రాయలసీమకు ద్రోహం చేసిందే జగన్ అని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వైసీపీ నేతల విమర్శలకు ధీటుగా ఏపీ మంత్రులు సమాధానం ఇచ్చా రు. వైసీపీ, సాక్ష మీడియా చేస్తోన్న తప్పుడు ప్రచారంపై దుయ్య బట్టారు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయిందని స్పష్టం చేశారు అచ్చెన్నాయు డు.2020 లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయి ందని తేల్చిచెప్పా రు. వైసీపీ హయాంలోనే ఎవరో ఎన్జీటీకి వెళ్తే స్టే ఇచ్చిందని ప్రశ్నించారు. ఈరోజు తాము ఆపామంటూ వైసీపీ నేతలు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఎవరి స్వార్థం కోసం వారు మాట్లాడుకుంటున్నారని విమర్శలు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వాస్తవాలను ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగినట్లుగా ఒక్క ఆధారమైన చూపించాలని సవాల్ విసిరారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో తమకు ఉన్న రిలేషన్ వేరని, ఏపీ ప్రయోజనాలు వేరని క్లారిటీ ఇచ్చారు. రిలేషన్ కోసం ఏపీ ప్రయోజనాలను తాము ఎప్పుడూ పణంగా పెట్టమని స్పష్టం చేశారు అచ్చెన్నాయుడు. రాయలసీమ అభివృద్ధికి కృషి: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిరాయలసీమ ద్రోహి ఎవరనే విషయం ప్రజలంతా తెలుసుకున్నారని ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు. జగన్ రాయలసీమకు చేసిన ద్రోహం గురించి ప్రజలు తెలుసుకునే కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని వ్యాఖ్యానించారు. జగన్ రాయలసీమ వాసులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. జగన్ రాయలసీమకు అన్యాయం చేయడంతోనే కూటమికి అక్కడ ఎక్కువగా సీట్లు వచ్చాయని తెలిపారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కూటమి ఎప్పుడూకట్టుబడి ఉందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# పాస్ పుస్తకాలపై జగన్ ఫొటో వేశారు హోంమంత్రి ఫైర్



**అనకాపల్లి జిల్లా, జనవరి 5:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ధ్వజమెత్తారు. గతంలో రైతులు రెవెన్యూ సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో ప్రజల సమస్యలు తీర్చడానికి రెవెన్యూ శాఖ కృషి చేస్తోందని తెలిపారు. 100 మంది ప్రజలు అర్జీలు ఇస్తే, అందులో 80మందివి భూ సమస్యలే ఉన్నాయని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై జగన్ మోహన్ రెడ్డి ఫొటో వేసుకున్నారని దుయ్యబట్టారు హోంమంత్రి అనిత.సోమవారం నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, హోం మంత్రి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ హాజరయ్యారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికా రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటా ్డారు హోంమంత్రి అనిత. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రజలకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ఇచ్చినట్లు గా రాజము ద్రతో కూడిన పాస్ పుస్తకాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ ఉంటుందని తెలిపా రు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా ఎలాంటి మోసాలు చేయడానికి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. పారిశ్రామికంగా పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందని వెల్లడించారు హోంమంత్రి అనిత.స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్, బొమ్మల పరిశ్రమ లాంటి ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని వివరించారు. ఈ సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షళన సంవత్సరంగా చూడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అడ్డరోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు సీఎస్ఆర్ నిధులతో 2,600 సైకిళ్లు ఇస్తున్నామని తెలిపారు. పిల్లలు ఎవరు పదోతరగతితో చదువులు ఆపకూడదని అన్నారు. ఉన్నతంగా చదువుకొని మహోన్నత స్థాయికి వెళ్లాలని సూచించారు. విద్యార్థులు, గంజాయి డ్రగ్స్ జోలికి పోకుండా మంచిగా చదువుకొని పాయకరావుపేట నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని హోంమంత్రి అనిత దిశానిర్దేశం చేశారు.

# ట్రంప్‌ను మోదీ ఆలింగనం చేసుకున్నా ఏ మేలు జరగలేదు

**న్యూ ఢిల్లీ :** భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ట్రంప్ మెప్పు పొందేందుకు మోదీ చేసిన పనుల వల్ల ఎలాంటి మేలు జరగలేదని తీవ్ర విమర్శలు చేసింది. బలవంతపు కౌగిలి ంతలు, ప్రచార కార్యక్రమాలు, సోషల్ మీడియా పోస్టులు భారత్‌కు చాల తక్కువ మేలు చేశాయని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎక్స్?లో పోస్ట్ చేశారు.వైట్‌హౌస్‌లో ప్రధానమంత్రి మోదీకి ఉన్న మంచి స్నేహితుడు భారత్ పట్ల తన అస్థిర విధానాన్ని కొనసాగిసు_న్నాడు. రష్యా నుంచి చమురు కొనుగోలును ఆపకపోతే భారత దేశం నుంచి అమెరికా దిగుమతులపై సుంకాలను పెంచుతా మని ఆయన మరోసారి బెదిరించారు. నమస్తే ట్రంప్, హౌడీ మోదీ కార్యక్రమాలు, బలవంతపు కౌగిలింతలు, అమెరికా అధ్యక్షుడిని ప్రశంసిస్తూ చేసిన సోషల్ మీడియా పోస్ట్‌ల వల్ల ఎలాంటి మేలు జరగలేదు.c అని అన్నారు.అయినా ప్రధానమం త్రి నుంచి ఒక్క మాట కూడా రావడం లేదుఃమరోవైపు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాథే మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశ గౌరవాన్ని కాపాడలేకపోతుందని విమర్శించారు. cట్రంప్ భారతదేశాన్ని అవమానిస్తూ, ఎగతాళి చేస్తున్నారు. అమెరికా ఒత్తిడితో తనను సంతోషపెట్టడానికి రష్యా చమురు దిగుమతిని ప్రధాని మోదీ



తగ్గించారని ట్రంప్ అన్నారు. ఇలాంటి వారు నా దేశాన్ని ఎగతాళి చేస్తున్నారు. అయినా కానీ ప్రధానమంత్రి నుంచి ఒక్క మాట కూడా రావడం లేదు. భారత గౌరవాన్ని కాపాడేందుకు వీరిని ఎదిరించలేని మోదీ ఓ బలహీనమైన, పిరికివాడు.c అని ఆమె ఎక్స్‌లో పోస్ట్ చేశారు.రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే సుంకాలను మరింత వేగంగా పెంచుతానని ట్రంప్ వార్నింగ్‌అం తకుముందు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా చమురు అంశంలో భారత్ తమకు సహకరిం చకపోతే సుంకాలను పెంచుతానని బెదిరింపులకు దిగారు. ప్రధాని నరేంద్ర మోదీ చాలా మంచి వ్యక్తి అని, తాను సంతోషంగా లేనన్న విషయం ఆయనకు తెలుసు అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తనను సంతోషపెట్టడం చాలా ముఖ్యమని, రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే సుంకాలను మరింత వేగంగా పెంచుతానని ట్రంప్ హెచ్చరించారు. అది భారత్‌కు మంచిది కాదన్నారు. ఈ మేరకు ట్రంప్ మాట్లాడిన ఆడియో క్లిప్‌ను శ్వేతసౌధం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో షేర్ చేసింది. భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న వేళ టారిఫ్‌లు పెంచుతానని ట్రంప్ బెదిరింపులు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొన్ని నెలల కిందట మోదీ తనతో మాట్లాడుతూ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రకటించి ట్రంప్ సంచలన వ్యాఖ్యాలు చేశారు. ఇప్పుడు తాజాగా బెదిరింపులకు దిగారు.రష్యా చమురు కొనుగోళ్లపై భారత్ వాదన కాగా, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ వస్తోంది. దేశీయ ఇంధన అవసరాల దృష్ట్యా తక్కువ ధరకు లభిస్తున్న చమురును కొనుగోలు చేయడం తప్పనిసరని దిల్లీ స్పష్టం చేస్తోంది. ఉక్రయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించడంతో, భారత్ రాయితీ ధరలకు చమురును దిగుమతి చేసుకుంటోంది. అయితే దీనిపై వాషింగ్టన్‌లో అసంతృప్తి పెరుగు తోంది. భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగించడం అమెరికా ఆంక్షల ప్రభావాన్ని తగ్గిస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది.

# సముద్ర ప్రతాప్ నౌక జలప్రవేశం ప్రారంభించిన రాజ్‌నాథ్ సింగ్




**పనాజీ:** సముద్ర జలాలాల్లో కాలుష్యాన్ని నియంత్రించే అధునాతన సాంకేతికతతో దేశీయంగా తయారు చేసిన ఃసముద్ర ప్రతాప్ః నౌకను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జలప్రవేశం చేయించారు. గోవా షిప్‌యార్డులో సోమవారంనాడు ఈ కార్యక్రమం జరిగి ంది. 114 మీటర్ల హైబ్రిడ్ పొల్యూషన్ కంట్రోల్ నౌకను ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా గోవా షిప్‌యార్ట్ లిమిటెడ్ నిర్మించింది. సముద్ర జలాల్లో కాలుష్యా న్ని, ముఖ్యంగా చమురు వ్యర్థాలను నిర్మూలించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం ఇందులో ఉంది. ఇందులో 60 శాతానికి పైగా స్వదేశీ పరికరాలను వినియోగించారు.మారిటైం సవాళ్లను ఎదుర్కొనే రీతిలో సముద్ర ప్రతాప్ యుద్ధ నౌకను తయారు చేసినట్టు రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా తెలిపారు. మారిటైం పొల్యూషన్, ఫైర్ ఫైటింగ్, సముద్ర, పర్యావరణ రక్షణతో పాటు కోస్తా తీరప్రాంతాల్లో పెట్రోలింగ్ సైతం నిర్వహిస్తుందన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కొంటున్న తరుణంలో మెరైన్ బయోడైవర్సిటీని పరిరక్షంచడం మన నైతిక బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో తయారు చేసే నౌకల్లో 90 శాతం స్వదేశీ సాంకేతికతను వాడేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

# రూ.180 కోట్ల సైబర్ మోసాల నెట్‌వర్క్

**ఢిల్లీ :** సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతూ దిల్లీ పోలీసులు శనివారం ఒక భారీ సైబర్ ఫ్రాడ్? నెట్‌వర్క్‌ను ఛేదించారు. ఃఆప రేషన్ సై–హాక్ పేరుతో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో, నకిలీ కంపెనీలు, మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా అక్రమ సొమ్మును చలామణి చేస్తున్న ఇద్దరు కీలక నిందితులను దిల్లీ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రాథమిక దర్యాప్తులో ఈ ముఠాకు సుమారు రూ.180 కోట్ల విలువైన 176 సైబర్ మోసాలతో సంబంధం ఉన్నట్లు తేలింది.ఆపరేషన్ సై–హాక్ వ్యూహంవ్యవస్థీకృత సైబర్ నేరాలను వేళ్లతో సహా పెకిలించడమే లక్ష్యంగా ఃఆపరేషన్ సై–హాక్ఃను ప్రారంభించినట్లు దిల్లీ డీసీపీ దేవేష్ కుమార్ మహ్లా తెలిపారు. సైబర్ మోసాల ద్వారా సంపాదించిన సొమ్మును సేకరించడం, బదిలీ చేయడం, దాచిపెట్టడం లాంటి కార్యకలాపాలను అరికట్టడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.సైబర్? ఫ్రాడ్? నెట్‌వర్క్‌ను ఛేదించారిలా!ఈ ఆపరేషన్ చేస్తున్నప్పుడు దిల్లీలోనే పలు అనుమానాస్పద బ్యాంక్ లావాదేవీలు పోలీసుల దృష్టికి వచ్చాయి. దీనిపై లోతుగా విచారణ జరపగా, ఒక ప్రైవేట్ బ్యాంకు ఖాతాలోకి సైబర్ మోసాల ద్వారా సంపాదించిన సొమ్ము క్రమం తప్పకుండా జమ అవుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఒక ప్రైవేట్ కంపెనీ పేరిట తెరిచిన ఈ ఖాతాను ఃమ్యూల్



అకౌంట్ః (నిధుల మళ్లింపు ఖాతా)గా వాడుతున్నట్లు తెలుసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులు మనీ లాండరింగ్ కోసం ఏకంగా 20 నకిలీ కంపెనీలను సృష్టించి, ఎలాంటి అనుమానం రాకుండా పలు దశల్లో నిధులను మళ్లించినట్లు గుర్తించారు.దేశవ్యాప్తంగా 176 కేసులుదేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగిన సైబర్ మోసాల సొమ్మును ఈ షెల్ కంపెనీల ద్వారా బదిలీ చేసేవారు. తద్వారా అసలు మూలాలను, ఖాతాదారులు (బెనిఫీషియరీ) వివరాలను గుర్తించడం కష్టతరం చేసేవారని పోలీసులు తెలిపారు. ఎన్‌సీఆర్ పీ (నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్) డేటా విశ్లేషణ ప్రకారం, ఈ ఖాతాలకు 176 సైబర్ మోసాల కేసులతో సంబంధం ఉందని, వీటి విలువ సుమారు రూ.180 కోట్లు ఉంటుందని చతెలిపారు.దర్యాప్తు ముమ్మరంఈ సైబర్ ఫ్రాడ్? నెట్‌వర్క్‌లో ఒక వ్యక్తిని ముందుంచి నకిలీ కంపెనీల పేరిట ఖాతాలు తెరిపించి, తెర వెనుక నుంచి అసలు సూత్రధారులు కార్యక లాపాలు సాగించేవారని డీసీపీ వెల్లడించారు. దర్యాప్తునకు సహకరించకపోవడంతో పాటు సాక్ష్యలను తారుమారు చేసేందుకు ప్రయత్నించిన సుశీల్ చావ్లా, రాజేష్ కుమార్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను, బ్యాంక్ ఖాతా వివరాలను దేశవ్యాప్తంగా నమోదైన ఇతర కేసులతో సరిపోల్చడానికి ఃఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ః (×4జ)కి పంపామన్నారు. ఈ ముఠాలోని ఇతర నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని పేర్కొన్నారు.

# అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళతాం : మమతా బెనర్జీ



**బంగాల్ :** బంగాల్‌లో జరుగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. ప్రక్రియను అమానవీయ ప్రవర్తనగా అభివర్ణించిన ఆమె, దీనిపై కోర్టును ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. అధికారుల వేధింపులు, భయంతో అనేక మంది మరణించడంతో పాటు ఆస్పత్రి పాలవుతున్నట్లు చెప్పారు. దక్షణ 24 పరగణాల జిల్లాలోని మురిగంగాలో వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రక్రియలో భాగంగా అనుసరిస్తున్న అమానవీయ ప్రవర్తన వల్ల అనేక మంది మరణిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా మంగళవారం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. అవసరమైతే సుప్రీం కోర్టుకు కూడా వెళ్లి అక్కడా వాదిస్థాం. గంగాసాగర్ సేతు డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉంది. ఈ క్రమంలోనే గంగసాగర్, దాని పరిసర ప్రాంతాల అభివృద్ధికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది. దీని టెండర్ ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించాం. ఈ రోజు శంకుస్థాపన చేశాం. వచ్చే 2–3 ఏళ్లలో ఈ వంతెన అవుతుందని ఆశిస్తున్నాం. ఈ అత్యాధునిక బ్రిడ్జికి సుమారు రూ. 1700 కోట్లు ఖర్చు అవుతుంది.

# నల్లమల సాగర్‌ను అడ్డుకోండి సుప్రీంకోర్టులో టీ సర్కార్ వాదనలు

**న్యూఢిల్లీ, జనవరి 5:** నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారణ ప్రారంభమైంది. తెలంగాణ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపిస్తున్నారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని.. ఆ మేరకు ఆర్డర్స్ ఇవ్వాలని సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం కోరింది. పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు చేపడుతోందని ఆరోపించింది. ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథరిటీని ఆదేశించాలని సుప్రీం ధర్మాసనాన్ని టి సర్కార్ అభ్యర్థించింది.కేంద్రం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్ట విరుద్ధ



మని పిటీషఅబశ్రీశ్రీన్‌లో తెలంగాణ సర్కార్ పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని తెలంగాణ వాదించింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జల సంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థించింది.బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని పిటిషన్‌లో కోరింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదించిందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ కూడా రాసింది. అయినప్పటికీ పోలవరం– నల్లమలసాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని సుప్రీంకోర్టును టీ సర్కార్ కోరింది.

# అమెరికా పై విరుచుకుపడ్డ చైనా

**అమెరికా :** వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోతో పాటు ఆయన భార్య సిలియా ఫ్లోరెస్లను అమెరికా సైనిక బలగాలు అదుపులోకి తీసుకుని న్యూయార్క్‌కు తరలించిన ఘటన అంతర్జాతీయంగా తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ ఘటనపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ, అమెరికా తనను తాను ప్రపంచ పోలీస్‌గా భావిస్తూ ఇతర దేశాల సార్వభౌ మత్వాన్ని ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఏ దేశానికీ అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించే హక్కు లేదని, బలప్రయోగంతో తన ఇష్టాలను రుద్దడం సరికాదని స్పష్టం చేశారు.ప్రపంచంలో శాంతి నెలకొనాలంటే అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని వాంగ్ యీ పేర్కొన్నారు. చైనా ఎప్పుడూ బలప్రయోగాన్ని సమర్థించదని, అంతర్జాతీయ చట్టాలు అన్ని దేశాల హక్కులను కాపాడాలని అన్నారు.ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు ఇప్పటికే అస్థిరంగా ఉన్నాయని, ఇలాంటి చర్యలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తాయని చైనా ఆందోళన వ్యక్తం చేసింది. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలా చమురును భారీగా కొనుగోలు చేస్తున్న చైనా, ఈ ఘటనను ఏకపక్ష దురాక్రమణగా అభివర్ణిస్తూ అమెరికాపై తీవ్ర విమర్శలు గుప్పించింది.



# ఢిల్లీ అల్లర్ల కేసు ఆ ఇద్దరికీ బెయిల్ నిరాకరించిన సుప్రీంకోర్టు

**ఢిల్లీ :** ఢిల్లీ అల్లర్ల కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులకు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. ఉమర్ ఖలీద్, శార్జీల్ ఇమామ్‌లకు బెయిల్ ఇవ్వడానికి కోర్టు నిరాకరించింది. (సోమవారం) ఉదయం 2020 ఢిల్లీ అల్లర్ల కేసుతో సంబంధం ఉన్న పలువురు నిందితుల బెయిల్ పిటిషన్లపై జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్వీ అంజారియాల నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. ఉమర్ ఖలీద్, శార్జీల్ ఇమామ్‌లపై ఉన్న తీవ్రమైన ఆరోపణలను న్యాయమూర్తులు పరిగణలోకి తీసుకున్నారు. అల్లర్లలో మిగిలిన నిందితులకంటే ఈ ఇద్దరి పాత్ర ఎక్కువగా ఉందని వారు అభిప్రాయపడ్డారు.ఉమర్ ఖలీద్, శార్జీల్ ఇమామ్‌లకు బెయిల్ ఇవ్వటం కుదరదని తేల్చి చెప్పారు. అంతేకాదు.. మిగిలిన ఐదుగురు నిందితులు ఫాతిమా, మీరన్ హైదర్, షిఫా ఉర్ రెహ్మాన్, మహ్మద్ షలీమ్ ఖాన్, షాదబ్ అహ్మద్‌లకు కండీషన్ బెయిల్ మంజూరు చేశారు. ఉమర్ ఖలీద్, శార్జీల్ ఇమామ్‌లు



ఈ రోజు నుంచి సరిగ్గా ఓ సంవత్సరం తర్వాత మళ్లీ బెయిల్ కోసం అప్లై చేసుకోవచ్చని న్యాయమూర్తులు తెలిపారు.కాగా, 2020లో ఢిల్లీలో జరిగిన అల్లర్లు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీశాయి. పౌరసత్వ సవరణ చట్టం (జూూూ)కు అనుకూలంగా, వ్యతిరేకంగా జరిగిన నిరసనల మధ్య ఈ అల్లర్లు చెలరేగాయి. ముఖ్యంగా ఈశాన్య ఢిల్లీలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుని అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. భారీగా ఆస్తి నష్టం జరిగింది. పోలీసుల వాదన ప్రకారం.. ఉమర్ ఖలీద్ అల్లర్లకు ముందు జరిగిన కొన్ని సమావేశాలు, ప్రసంగాల ద్వారా హింసకు దారితీసే కుట్రలో భాగస్వామి అయ్యాడు. శార్జీల్ ఇమామ్ కూడా ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయటమే కాకుండా రహదారుల దిగ్బంధనాలకు ప్రేరేపించాడు.

# ఢిల్లీ గాలిలో ప్రమాదకర బ్యాక్టీరియా

**ఢిల్లీ :** గాలిలో మానవ ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదం కలిగించే బ్యాక్టీరియా ఉన్నట్టు తాజా అధ్యయనంలో తేలింది. యాంటీ బయాటిక్స్‌కు కూడా లొంగని సూపర్‌బగ్ నగర గాలిలో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నట్టు జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) శాస్త్రవేత్తలు గుర్తించారు. జేఎన్‌యూ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో, ముఖ్యంగా ఢిల్లీలోని మురికివాడలు, అధిక జనసాంద్రత ఉన్న రద్దీ ప్రాంతాల్లో ఈ బ్యాక్టీరియా తీవ్రంగా ఉన్నట్టు వెల్లడైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔూూ) నిర్దేశించిన పరిమితులతో పోలిస్తే, గాలిలోని బ్యాక్టీరియా స్థాయి 16 రెట్లు అధికంగా ఉన్నట్టు నివేదిక పేర్కొంది.ఈ సూపర్‌బగ్ యాంటీ బయాటిక్స్‌కు ప్రతిఘటన చూపడంతో చికిత్స మరింత క్లిష్టంగా మారుతున్నట్టు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఇది న్యుమోనియా, రక్త సంక్రమణలు (బ్లడ్ ఇన్‌ఫెక్షన్లు) వంటి తీవ్రమైన వ్యాధులకు కారణమవుతున్నట్టు అధ్యయనంలో వెల్లడైంది.వాతావరణ కాలుష్యం, మురుగు నీటి సమస్యలు, పారిశుధ్య లోపాలు, జనసాంద్రత ఎక్కువగా ఉండటం వంటి కారణాల వల్ల ఈ బ్యాక్టీరియా గాలిలో వ్యాపిస్తోందని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. దీని ప్రభావం చిన్నపిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, కాలుష్య నియంత్రణకు కఠిన చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వ స్థాయిలో గాలిలోని సూక్ష్మజీవులపై మరింత పరిశోధన చేసి తగిన నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.



# పీఓకే సహా జమ్మూకశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలి బ్రిటన్ ఎంపీ బ్లాక్‌మన్

**జైపూర్:** జమ్మూకశ్మీర్‌పై బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ తో సహా జమ్మూకశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో విలీనం చేయాలని అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేయాలని తాను మూడు దశాబ్దాల క్రితమే చెప్పానని, ఆ పని 1992లో కశ్మీర్ పండిట్ల వలసల కన్నా ముందే చేపట్టాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జైపూర్‌లో సోమవారం నాడు జరిగిన హై–టీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, 1990 మొదట్లో కశ్మీర్ పండిట్లు వలసలు వెళ్తున్నప్పుడే తన వైఖరిని స్పష్టం చేసినట్టు చెప్పారు.ఃప్రధానమంత్రి నరేంద్ర మోదీ 370వ అధికరణను రద్దు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి అమలు చేయడానికి చాలాకాలం ముందే 1992లో నేను ఈ విషయం ప్రస్తావించాను. కశ్మీర్ పండిట్లకు తీవ్రం అన్యాయం జరుగుతోందంటూ యూకేలో ఒక సమావేశం కూడా నిర్వహించాం. మతం, ఇతర కారణాలతో కశ్మీర్ పండిట్లు తమ పూర్వీకుల ఇళ్లు బలవంతంగా వదిలివెళ్లాల్సి రావడాన్ని ఖండించాంః అని బ్లాక్‌మన్ తెలిపారు.జమ్మూకశ్మీర్‌అబశ్రీశ్రీలోని ప్రాంతాలను బలవంతంగా ఆక్రమించుకోవడం, పీఓకే ప్రాంతంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విస్తరించడం సరైన చర్య కాదని, ఈ విషయం తాను పదేపదే చెబుతూ వచ్చానని ఆయన అన్నారు. జమ్మూకశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో విలీనం చేయాలనీ తాను అనేకసార్లు సూచించానని చెప్పారు.పహల్గాం దాడికి ఖండపహల్గాం ఉగ్రదాడిని కూడా బ్లాక్‌మన్ ఖండించారు. ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంపై విచారం వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా జమ్మూకశ్మీర్‌లో అక్కడ శాంతి నెలకొందని తాము భావించినప్పటికీ పహల్గాం దాడితో ఉగ్రస మస్య మళ్లీ వెలుగులోకి వచ్చిందన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు ప్రపంచ దేశాలు బాసటగా నిలబడటం ముఖ్యమని చెప్పారు.

# రూ. 300 కోట్ల భారీ డీల్‌ను వదిలేసిన విరాట్ కోహ్లీ



భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ బ్రాండ్ విలువ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆయన దేనిని తాకినా అది బంగారమే అవుతుంది. అయితే, తాజాగా కోహ్లీ తన_రీర్‌లో అత్యంత కీలకమైన ఆర్థిక నిర్ణయాన్ని తీసుకున్నారు. గత ఎనిమిదేళ్లుగా ప్యూమా ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న కోహ్లీ, ఆ బంధానికి స్వస్తి పలికారు.రూ. 300 కోట్ల ఆఫర్ తిరస్కరణ.ప్యూమా సంస్థ కోహ్లీతో తన ఒప్పందాన్ని పునరుద్ధరించుకోవడానికి దాదాపు రూ. 300 కోట్లు ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే, ఈ భారీ మొత్తాన్ని కోహ్లీ సున్నితంగా తిరస్కరిం చారు. విదేశీ బ్రాండ్‌ల కంటే స్వదేశీ బ్రాండ్‌లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నా రు.ప్యూమా నుంచి తప్పుకున్న వెంటనే, కోహ్లీ భారతీయ స్పోర్ట్స్‌వేర్ స్టార్టప్ అయిన 'అజిలిటాస్ స్పోర్ట్స్' లో పెట్టుబడిదారుగా చేరారు. ఈ సంస్థ విలువ ప్రస్తుతం సుమారు రూ. 2,058 కోట్లు. ప్యూమా ఇండియా మాజీ ఎండీ అభిషేక్ గంగూలీ ప్రారంభించిన ఈ సంస్థ, క్రీడా సాగ్రి, పాదరక్షల తయారీలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.కోహ్లీ ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారు..?స్వదేశీ బ్రాండ్‌కు మద్దతు: 'మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తితో భారతీయ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి గుర్తింపు తేవడం.వ్యాపార భాగస్వామ్యం: కేవలం బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం కంటే, సంస్థలో వాటాను కలిగి ఉండటం వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని కోహ్లీ భావిస్తున్నారు.క్రీడా రంగంపై పట్టు: అజిలిటాస్ సంస్థ కేవలం షూస్ మాత్రమే కాకుండా, స్పోర్ట్స్ ఎకోసిస్టమ్ మొత్తాన్ని మార్చే ప్రణాళికతో ఉండటం కోహ్లీని ఆకర్షించింది.వ్యాపారవేత్తగా కోహ్లీ సామ్రాజ్యం: విరాట్ కోహ్లీకి ఇప్పటికే 'వన్8' (శీఅవ8), 'రాంగ్ణ వంటి విజయవంతమైన బ్రాండ్‌లు ఉన్నాయి. ఇప్పుడు అజిలిటాస్‌లో చేరడం ద్వారా ఆయన తన వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించారు. ఒకప్పుడు బ్రాండ్ల కోసం ఆడే ఆటగాడి స్థాయి నుంచి, బ్రాండ్లను నిర్మించే స్థాయికి కోహ్లీ ఎదిగారు

డబ్బు కంటే దేశీయ వృద్ధి, దీర్ఘకాలిక విజయం ముఖ్యమని కోహ్లీ మరోసారి నిరూపించారు. రూ. 300 కోట్ల డీల్‌ను వదులుకుని భారతీయ కంపెనీలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆయన తన అభిమానులకు, యువ పారిశ్రామికవేత్తలకు గొప్ప సందేశాన్ని ఇచ్చారు.

# మ్యాజిక్ కాదు నిజం జస్ట్ రూ 2 లక్షలతో రూ.75 లక్షలు



స్టాక్ మార్కెట్‌లో 90 శాతం మంది ఎందుకు నష్టపోతున్నారు.? కొత్తగా మార్కెట్‌లోకి వచ్చేవారు ట్రేడింగ్ చేయాలా లేక ఇన్వెస్ట్‌మెంట్ చేయాలా. ఇలా అందరిలోనూ చాలా ప్రశ్నలు ఉంటాయి. వాస్తవానికి స్టాక్ మార్కెట్ అనేది ఒక వైకుంఠపాళీ. ఇందులో మనం ఇన్వెస్ట్ చేశామంటే.. కచ్చిత ంగా సహనంగా వేచి చూడాల్సిందే. మార్కెట్‌లో సంపదను సృష్టిం చాలంటే. మన సహనాన్ని మనమే పరీక్షంచు కోవాలి. అప్పుడే మనస్తత్వం, సంపద రెండూ వస్తాయి. ఈ క్రమంలోనే ఓ వ్యక్తి తన రూ. 2.75 లక్షల పెట్టుబడిని.. ఎలా రూ. 75 లక్షలు చేశాడో చూసేద్దాంవివరాల్లోకి వెళ్తే.. చాలామంది స్టాక్ మార్కెట్‌ను సులభంగా డబ్బు సంపా దించే మార్గంగా చూస్తారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల ఎక్కువగా నష్టపోతారు. మార్కెట్‌ను ఒక వ్యాపారంగా కాకుండా.. జూదంగా పరిగణనలోకి తీసుకుని.. స్వల్పకాలిక లాభాలపై దృష్టి పెట్టి.. భావోద్వేగాలకు లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకుని కష్టాల్లో పడతారు. కొత్తగా మార్కెట్‌లోకి వచ్చేవారికి ఇన్వెస్ట్‌మెంట్ మార్గమే సరైనది. ఇన్వెస్ట్‌మెంట్ మనం చేస్తున్నామంటే.. కచ్చితంగా మార్కెట్ కదలికలు, స్టాక్ పనితీరు, కంపెనీల ఫలితాలు, ఆర్థిక వ్యవస్థ ప్రభావం లాంటివి అర్థం చేసుకోవాలి. ఇక ట్రేడింగ్ విషయానికొస్తే.. అది మనకు సరిపోతుందా లేదా అని ఆలోచించుకోవాలి. ట్రేడింగ్‌లో సాంకేతిక అంశాలతో పాటు సైకాలజీ చాలా కీలకమని.. సెబీ నివేదికల ప్రకారం ట్రేడింగ్‌లో 90 శాతం మంది దారుణంగా విఫలమయ్యారని గుర్తు చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, ఆర్థిక వ్యవస్థ ఫెయిల్యూర్స్ లాంటివి స్టాక్ మార్కెట్ తక్షణమే స్పందించేలా చేస్తాయి.ఇక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్ లాంటి కంపెనీలు దశాబ్దాల క్రితం చాలా తక్కువ ధరల్లో ఉండేవి. వీటిల్లో దీర్ఘకాలిక పెట్టుబడులు కంపెనీ వృద్ధి చెందుతున్న కొద్దీ పెరుగుతూపోతాయి. 2017-19 మధ్య ఓ వ్యక్తి తన కుమార్తె కోసం దాదాపు రూ. 2.75 లక్షలు డిక్సన్ టెక్నాలజీస్, లారస్ ల్యాబ్స్, హెడీఎఫ్‌సీ బ్యాంక్ లాంటి కంపెనీలలో పెట్టుబడి పెట్టాడు. అయితే కోవిడ్ సమయంలో మార్కెట్ క్రాష్ అవుతుందనుకుని.. వాటిని అమ్మేశాడు. అప్పుడు కొంత లాభాన్ని వెనకేసుకుని ఉన్నాడు. అయితే అవి ఇప్పటివరకు ఉంచితే.. కచ్చితంగా రూ. 75 లక్షల పోర్ట్‌ఫోలియోగా మారేది. దీన్ని డివిడెండ్, బోనస్, స్ప్లిట్ లాంటి అంశాలను కలిపితే.. భారీ మొత్తం రాబడిని లెక్కించవచ్చు. కాగా, ఎప్పుడూ కూడా మార్కెట్‌కు వ్యతిరేకంగా 'రివెంజ్ ట్రేడింగ్ణ చేసి, ఫ్యూచర్స్ పొజిషన్లను ఉంచుకోవడం వల్ల తీవ్ర నష్టాలు చూడవచ్చు. అలాంటి సమయాల్లో రిస్క్ మేనేజ్‌మెంట్, హెడ్జింగ్ చాలా అవసరం.

# మరోసారి తెరపైకి వీవీఎస్ లక్ష్మణ్ పేరు టెస్టుల్లో మార్పు కోరుతున్న గిల్



2025లో భారత టెస్టు జట్టు తీవ్ర నిరాశను ఎదుర్కొంది. దక్షిణాఫ్రికాతో స్వదేశంలో 0-2తో వైట్‌వాష్‌కు గురైంది. అంతకుముందు నవంబర్ 2024లో న్యూజిలాండ్ చేతిలో 0-3తో క్లీన్‌స్వీప్ అయింది. వరుస పరాజయాలతో తీవ్ర ఒత్తిడిలోకి వెళ్లిన టీమిండియా.. ఇప్పుడు 2026లో పుంజుకుని 2027 వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ చేరడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో టెస్టు జట్టులో పలు మార్పులు చోటు చేసుకోనున్నట్లు తెలుస్తోంది. టెస్టు_ప్టెన్ శుభ్‌మన్ గిల్ కీలక సూచనతో ముందుకు వచ్చాడు. ప్రతి టెస్టు సిరీస్‌కు ముందు తప్పనిసరిగా 15 రోజుల రెడ్‌బాల్ క్యాంప్ నిర్వహించాలని బీసీసీఐని కోరినట్లు సమాచారం.ప్రాక్టీస్ లేమి వల్లే..'టెస్టు సిరీస్‌కు ముందు సరైన సన్నాహాలు జరగడం లేదు. ఈ విషయంలో గిల్‌స్పష్టంగా ఉన్నాడు. ఈ సీజన్‌లో షెడ్యూల్ చాలా గందరగోళంగా ఉండటంతో ఆటగాళ్లకు ప్రాక్టీస్ చేయడానికి సరైన సమయం దొరకలేదు. కనీసం 15 రోజుల రెడ్ బాల్ క్యాంప్ ఉంటేనే ఫలితాలు వస్తాయని గిల్ బోర్డుకు సూచించాడు' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.షెడ్యూల్ వల్లే.2025లో భారత జట్టు చాలా బిజీ అయింది. ఆసియా కప్ గెలిచిన నాలుగు రోజుల్లోనే వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ ఆడింది. అలాగే ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ ముగిసిన ఆరు రోజుల్లోనే దక్షిణాఫ్రికాతో టెస్టులు ప్రారంభమయ్యాయి. 2026లోనూ భారత్‌కు వరుసగా వైట్ బాల్ సిరీస్‌లు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రతి టెస్టు సిరీస్‌కు 15 రోజుల క్యాంప్ నిర్వహించడం పెద్ద సవాలేనని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నాయి.లక్ష్మణ్‌కు బాధ్యతలు అప్పగించనున్నారా? ఈ క్యాంపుల నిర్వహణ కోసం బీసీసీఐ కొత్త మార్గం ఆలోచిస్తోంది. టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఎక్కువగా వైట్‌బాల్ జట్లతో బిజీగా ఉండే అవకాశం ఉండటంతో.. నేషనల్ క్రికెట్ అకాడమీ (జశీజు) చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ సేవలను వినియోగించాలనే ఆలోచనలో బోర్డు ఉందని సమాచారం. 'కొన్ని సందర్భాల్లో గంభీర్ వైట్‌బాల్ టీమ్‌తో ఉంటారు. అదే సమయంలో టెస్టు సిరీస్ దగ్గరపడితే.. రెడ్ బాల్ క్యాంప్ నిర్వహణ బాధ్యతలను వీవీఎస్ లక్ష్మణ్‌కు అప్పగించే అవకాశం ఉంది' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

# పీఎఫ్ ఖాతాదారులకు అదిరిపోయే సంక్రాంతి గిఫ్ట్






ఎంప్లాయూస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ దేశంలోని ప్రైవేట్ ఉద్యోగు లకు ప్రయోజనం చేకూర్చేలా అనేక కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. పరిస్థితులకు అనుగుణంగా ఉద్యోగులకు లబ్ది చేకూర్చేందుకు ఈపీఎఫ్‌లో ఎప్పటికప్పుడు నూతన మార్పులు అమలు చేస్తోంది. తాజాగా ఉద్యోగులకు మరింత బెనిఫిట్ జరిగేలా ఈపీఎఫ్‌వో మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు రెడీ అవుతోంది. పీఎఫ్ ఖాతాదారులకు ఉద్యోగుల పెన్షన్ పథకం(జుూా)ను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఉద్యోగి రిటైర్మెంట్ అయిన తర్వాత నెలనెలా పెన్షన్ అందించడమే ఈ పథకం లక్ష్యం. పీఎఫ్ అకౌంట్ కలిగి ఉన్న ప్రతీ ఉద్యోగికి ఈ స్కీమ్ వర్తిస్తుంది. తాజాగా ఈ స్కీమ్‌లో పలు మార్పులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది.పెన్షన్ పెంపుప్రస్తుతం ఈపీఎఫ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత కనీస పెన్షన్ రూ.వెయ్యి చెల్లిస్తుంది. ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు దీనిని ఇప్పుడు రూ.5 వేలకు పెంచాలని కేంద్రం చూస్తోం ది. ఎన్నో సంవత్సరాలుగా కనీస పెన్షన్ లిమిట్ రూ.వెయ్యి మాత్రమే ఉంది. ద్రవ్యోల్బణం, ఖర్చులు పెరుగుతున్నప్పటికీ.. ఇప్పటివరకు పెన్షన్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. జీవన ప్రమాణాలు, ఖర్చులు పెరిగిన తరుణంలో పెన్షన్‌ను పెంచాలని మోదీ ప్రభుత్వం భావిస్తోంది. త్వరలో దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ప్రస్తుతం పెంపుపై చర్చలు సాగుతున్నాయి. కనీస పెన్షన్‌ను రూ.వెయ్యి నుంచి రూ.5 వేలకు పెంచాలనేప్రతిపాదన ఉంది. ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ తమ ప్రాథమిక అవసరాలకు కూడా సరిపోవడం లేదని పెన్షన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సూపర్ బెనిఫిట్ఈపీఎఫ్‌వో ఖాతాదారు లందరికీ ఎంప్లాయూస్ పెన్షన్ స్కీమ్ అమలవుతోంది. తమ ఉద్యోగ జీవితంలో కనీసం 10 సంవత్సరాలు ఈపీఎఫ్ చందా చెల్లించినవారికి 58 సంవత్సరాల తర్వాత నెలనెలా పెన్షన్ పొందవచ్చు. ప్రభుత్వం కనీస పెన్షన్ రూ.5 వేలకు పెంచితే ఉద్యోగులందరికీ లాభం జరగనుంది. ఇక ఇప్పటికే పదవీ విరమణ చేసినవారు, కనీస పెన్షన్ పొందుతున్న లక్షలాది మంది రిటైర్మెంట్ ఉద్యోగులు ప్రయోజనం పొందనున్నారు.

# బీసీసీఐ / బీసీబీ క్రికెట్ బోర్డుల మధ్య వైరం

ఢాకా : భారత్, బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో క్రికెట్ వ్యవహారాలు కొత్త మలుపు తీసుకున్నాయి. గత కొన్ని నెలలుగా అన్నిశితి వాతావరణంతో కొట్టుమిట్టాడుతున్న బంగ్లాదేశ్‌లో క్రికెట్‌ను పావుగా మార్చుకుంటూ భారత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఓవైపు మైనార్టీ హిందువులను విచక్షణా రహితంగా చంపేస్తూ రాక్షసా నందం పొందుతున్న బంగ్లా తాజాగా బీసీసీఐ లక్ష్యంగా పావులు కదుపుతున్నది. ఐపీఎల్ నుంచి తమ దేశ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తీసివే యడాన్ని బూచిగా చూపిస్తూ త్వరలో భారత్‌లో మొదలయ్యే టీ20 ప్రపంచకప్ టోర్నీకి తమ దేశ జట్టును పంపించమంటూ బంగ్లా క్రికెట్ బోర్డు (బీసీబీ) సన్నాయి నొక్కులు నొక్కుతున్నది. తమ దేశ క్రికెటర్ల భద్రత దృష్ట్యా బంగ్లా ఆడే మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు మార్చాలంటూ కొత్త పల్లవి అందుకుంది. ముస్తాఫి జుర్‌ను తీసేయాలంటూ కేకేఆర్ మేనేజ్‌మెంట్‌ను బీసీసీఐ ఆదేశించిన కొన్ని గంటల వ్యవధిలోనే అటు బంగ్లా అధికార వర్గాలతో పాటు బీసీబీ సభ్యులు హుటాహుటిన సమావేశమై..భారత్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నారు.శనివారం సాయంత్రమే సమావేశమైన ఆ దేశ క్రీడా సలహాదారు అసిఫ్ నజ్రుల్.. బంగ్లాదేశ్ జట్టు ఎట్టి పరిస్థితుల్లో భారత్‌లో పర్యటించేది లేదని స్పష్టం చేశాడు. దీన్ని ఆసారాగా చేసుకుంటూ కొన్ని గంటల వ్యవధిలోనే నజ్రుల్ మాటలకు వంతపాడుతూ బీసీబీ పెద్దలు అధికారికంగా ఒక ప్రకటన వెలువరించారు. మెగాటోర్నీకి ముందు భారత్‌తో పాటు బీసీసీఐని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. అందుకు అనుగుణంగా ఫిబ్రవరి 7వ తేదీన భారత్‌లో మొదలయ్యే టీ20 ప్రపంచకప్ టోర్నీకి తమ జాతీయ జట్టును పంపవద్దని బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్‌లో కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. 'గడిచిన 24 గంటలుగా జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాం. భారత్‌లో బంగ్లాదేశ్ ఆడే మ్యాచ్‌ల పరిస్థితిపై చర్చించాం. ప్రస్తుత పరిస్థితుల్లో తమ దేశ క్రికెటర్లతో పాటు సహాయక సిబ్బందికి భద్రత విషయంలో ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తాం. వారి సూచనలకు అనుగుణంగా భద్రతా కారణాల రిత్యా మెగాటోర్నీ కోసం భారత్‌లో పర్యటించవద్దన్న నిర్ణయానికి వచ్చాం. అక్కడ జరిగే మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలంటూ ఐసీసీకి విజ్ఞప్తి చేస్తున్నాం' అని బీసీబీ పేర్కొంది.మా మ్యాచ్‌లు లంకకు మార్చండి : బీసీబీప్రస్తుతం భారత్, బంగ్లాదేశ్ మధ్య రాజకీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను అక్కడి నుంచి శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి బీసీబీ ప్రాథమికంగా విజ్ఞప్తి చేసింది. మెగాటోర్నీని నిర్వహించే ఐసీసీ ఈ విషయంలో కలుగజేసుకోవాలని కోరింది. సాధ్యమైనంత తొందరగా దీన్ని పరిష్కరించాలంటూ లేఖలో అభ్యర్థించే ప్రయత్నం చేసింది. అయితే ఇప్పటికే షెడ్యూల్ ఖరారైన నేపథ్యంలో బంగ్లా మ్యాచ్‌లను తరలించే విషయంలో ఐసీసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది అనేది ఆసక్తికరంగా మారింది.బీసీబీ కంటే ముందే నిర్ణయం : ఓవైపు ఐపీఎల్ నుంచి ముస్తాఫిజుర్ రెహమాన్ తీసివేయడాన్ని సాకుగా చూపిస్తూ భారత్‌ను ఇరకాటంలో పెట్టేందుకు బంగ్లా ప్రభుత్వ పెద్దలు పిచ్చి ప్రయత్నాలు చేశారు. దేశ క్రికెట్ బోర్డు కంటే ముందే భేటీ అయ్యి భారత్‌పై బురద చల్లేందుకు ప్రణాళికలు రచించారు. అందులో భాగంగా ఓవైపు తమ దేశ అంతర్గత భద్రతపై అన్ని దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు కొత్త పల్లవి అందుకున్నారు. క్రికెట్ విషయంలో బీసీసీఐ మతాన్ని తీసుకొస్తుందంటూ ఆ దేశ క్రీడా సలహాదారు అసిఫ్ నజ్రుల్ కొత్త భాష్యం చెప్పాడు. దీన్ని బలపరుస్తూ బెంగాల్ భాషలో తన అధికారిక ఫేస్‌బుక్ పేజీలో వ్యాసం రాసుకొచ్చాడు. ముస్తాఫిజుర్ ఉదంతాన్ని బూచిగా చూపిస్తూ మెగాటోర్నీ కోసం భారత్‌కు రాలేమంటూ ప్రగల్భాలు పలికాడు. అంతటితో ఆగకుండా ఈ విషయాన్ని రాతపూర్వకంగా ఐసీసీ దృష్టికి తీస్కువెళ్లాలంటూ బీసీబీకి ఆదేశాలు ఇచ్చినట్లు బిల్డప్ ఇచ్చాడు. బీసీబీతో కాంట్రాక్టు ఉన్న ఏ క్రికెటర్ కూడా ఐపీఎల్‌లో ఆడకుండా చూడాలంటూ బీసీబీకి సూచించాడు.

# బంగారం కొనేవారికి అలర్ట్ ఈ కారణాలతో మళ్లీ భారీగా పెరగనున్న గోల్డ్ ధరలు



ప్రపంచ రాజకీయ యవనికపై అనూహ్య మార్పులు చోటుచేసుకుం టున్నాయి. వెనిజులాపై అమెరికా సైనిక దాడుల తర్వాత భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. ఈ అనిశ్చితి మధ్య పెట్టుబ డిదారులు మళ్లీ సురక్షత స్వర్గంగా భావించే బంగారం వైపు పరుగులు తీస్తున్నారు. 2025లో ఏకంగా 70శాతం లాభాలను పంచిన పసిడి, 1979 తర్వాత అత్యుత్తమ వార్షిక పనితీరును కనబరిచింది. ఇప్పుడు 2026 ప్రారంభంలో కూడా అదే జోరు కనిపిస్తోంది. ఈ సోమవారం బంగారం ధరలను ప్రభావితం చేసే 5 ప్రధాన కారణాలను ఇప్పుడు తెలుసుకుందాం..వెనిజులాలోని భారీ బంగారు నిల్వలుదక్షిణ అమెరికాలో వెనిజులా అత్యధిక బంగారు నిల్వలను కలిగి ఉంది. అక్కడ సుమారు 161 మెట్రిక్ టన్నుల బంగారం ఉన్నట్లు అంచనా.. దీని విలువ దాదాపు 22 బిలియన్ డాలర్లు. ఇప్పుడు అక్కడ యుద్ధ వాతావరణం నెలకొనడంతో సరఫరా గొలుసు దెబ్బతినే అవకాశం ఉంది. ఇది ప్రపంచ మార్కెట్‌లో పసిడి కొరతకు దారితీసి ధరలను పెంచవచ్చుముడి చమురు సెగ.. పెరుగుతున్న అనిశ్చితిప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 61 డాలర్ల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, వెనిజులా సంక్షభం, ఞ్రాజుజ దేశాల్లో నెలకొన్న టెన్షన్లు మార్కెట్‌ను కలవరపెడుతున్నాయి. ఇంధన ధరల్లో హెచ్చుతగ్గులు సహజంగానే ద్రవ్యోల్బణానికి దారితీస్తాయి. ద్రవ్యోల్బణాన్ని తట్టుకోవడానికి పెట్టుబడిదారులు బంగారంపై మొగ్గు చూపుతారు. ప్రస్తుతం బంగారం-వెండి నిష్పత్తి 60కి చేరుకుంది. దీని అర్థం వెండి కొనుగోళ్లు ఇప్పటికే గరిష్ట స్థాయికి చేరాయని, ఇకపై బంగారం బలపడటానికి ఎక్కువ అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిష్పత్తి ఆధారంగా పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను వెండి నుంచి బంగారం వైపు మళ్లించే అవకాశం ఉంది.రంగంలోకి డిజిటల్ దిగ్గజాలుక్రిప్టో దిగ్గజం టెథర్ తన నిల్వల్లో ఏకంగా 100 టన్నులకు పైగా బంగారాన్ని చేర్చుకుంది. ఒక పెద్ద సంస్థ ఇంత భారీ స్థాయిలో బంగారాన్ని కొనుగోలు చేయడం అంటే భవిష్యత్తులో బంగారం ధరలు మరింత పెరుగుతాయని వారు అంచనా వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇది మార్కెట్‌లో బుల్లిష్ సెంటిమెంట్‌ను పెంచుతోంది.బలహీనపడుతున్న రూపాయిభారతీయ పెట్టుబడిదారులకు రూపాయి విలువ పతనం మరో శాపంగా మారింది. 2025లో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 5శాతం క్షిణించింది. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతో పాటు రూపాయి బలహీనపడటం వల్ల భారత్‌లో పసిడి ధరలు సామాన్యులకు మరింత భారంగా మారుతున్నాయి. భౌగోళిక ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే, ఈ ఏడాది కూడా బంగారం కొత్త రికార్డులను సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# నా పెళ్లి అయ్యి, అబార్షన్ కూడా అయ్యిందని అన్నారు



నటి పూనమ్ కౌర్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. హీరోయిన్ గా_రీర్ మొదలు పెట్టిన ఈ చిన్నది ఆతర్వాత సహాయక పాత్రల్లో కనిపించి మెప్పించింది. ఆ తర్వాత సినిమాల నుంచి దూరం అయ్యింది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సంచలన విషయాలను పంచుకున్నారు. మీడియా తనను ఎలా తప్పుగా చిత్రీకరించిందో, రాజకీయ వర్గాల నుండి తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ఆమె వివరించారు. ఆమె న్యాయం కోసం మీటూ అసోసియేషన్‌ను ఆశ్రయించడానికి కారణాలను కూడా తెలిపారు పూనమ్ కౌర్, పోలీసు స్టేషన్లలో న్యాయం అమ్ముడుపోతుందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.చేనేత వస్త్రాలపై 0 జీఎస్టీ కోసం జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో 97 మంది ఎంపీల సంతకాలను సేకరించేందుకు ఆమె కృషి చేశా. అయితే, ఈ కృషిని ప్రజలు తనను ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా చూసేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు పూనమ్. తాను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కానని, ఏ పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేశారు. అలాగే తనకు అమ్మమ్మ హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు గిల్టీగా అనిపించిందని, తాను పడుతున్న కష్టం, ట్రామా తన కుటుంబంపై కూడా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.నా పెళ్లి అయిపోయింది, అబార్షన్ కూడా అయిపోయింది, నాకు స్కీట్ర్ పిల్లలు కూడా ఉన్నారు. అలాగే రాహుల్ గాంధీతో పెళ్లి అయిపోయింది, అఫైర్ కూడా ఉంది. ఈ పుకార్లన్నీ పుట్టించిన మీడియాకు ధన్యవాదాలు తెలుపుతున్నా అని ఆమె అన్నారు.. ఒక రాజకీయ పార్టీతో సన్నిహితంగా ఉండి ఉంటే తన జీవితం ఇంత కష్టంగా ఉండేది కాదని ఆమె అన్నారు. చిన్ననాటి నుండి మహాభారతం, రామాయణం చూస్తే, రాజకీయాల్లో అమ్మాయిలనే బలిపశువులుగా వాడుతారని ఆమె అన్నారు. తన సిక్కు వారసత్వం, మహారాజా రంజిత్ సింగ్ వంశం నుంచి వచ్చిన తన కుటుంబం గురించి వివరించారు. తాను చేసిన చేనేత పని పెద్ద పెద్ద మంత్రుల కూతుర్లు లేదా కోడళ్ళు చేసి ఉంటే వేరే స్థాయిలో ప్రశంసలు అందుకునేవని అభిప్రాయపడ్డారు. జయలలిత, సుష్మా స్వరాజ్, సింధుతాయ్ సప్కల్ వంటి నాయకులను గుర్తు చేసుకున్నారు. ఢిల్లీలో తాను నిర్వహించిన ఒక సమావేశానికి 15 మంది ఎంపీలు హాజరయ్యారని, అయితే ఆ టెలికాస్ట్ ను ఇక్కడ ఆపేశారని తెలిపారు. రతన్ టాటా నుండి వీడియో కాల్ వచ్చినప్పుడు తన సంతోషాన్ని వర్ణించారు. తన తండ్రి, గురువుల మార్గదర్శకత్వంలోనే చేనేత పనిని చేపట్టినట్లు పూనమ్ కౌర్ వెల్లడించారు.

## ఆస్కార్ విజేత చంద్రబోస్ నిర్మించిన ఆ గ్రంథలయం వెనుక ఉన్న అసలు కథ ఇదే!



తన_రీర్ ఆరంభంలో అక్షరాల మీద ఉన్న విపరీతమైన వ్యామోహంతో ఆయన ఒక చిన్న పొరపాటు చేశారు. ఒక అరుదైన పుస్తకాన్ని ఎవరికీ తెలియకుండా తన వెంట తెచ్చుకున్నారు. ఆ పుస్తకం వెల అప్పట్లో కేవలం నలభై రూపాయలు మాత్రమే. కానీ, ఆ పుస్తకం ద్వారా ఆయన పొందిన జ్ఞానం మాత్రం కోట్ల విలువైనది. తనను ఇంతటి ఉన్నత స్థానంలో నిలబెట్టిన ఆ నలభై రూపాయల పుస్తకానికి బదులుగా, ఆయన తన సొంత ఊరిలో ఏకంగా 40 లక్షల రూపాయల ఖర్చుతో ఒక భారీ విజ్ఞాన భాండాగారాన్ని నిర్మించారు. ఒక అక్షర ప్రేమికుడిగా ఆయన చేసిన ఆ ప్రాయశ్చిత్తం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.నలభై రూపాయల పుస్తకం.. నలభై లక్షల గ్రంథలయంఅసలు విషయం ఏమిటంటే.. చంద్రబోస్ తన విద్యార్థి దశలో లేదా సినీ ప్రయాణ ప్రారంభంలో ఒక నిఘంటువును ఎవరికీ చెప్పకుండా తీసుకోవాల్సి వచ్చింది. ఆ పుస్తకం విలువ అప్పట్లో కేవలం 40 రూపాయలు. అయితే, ఆ పుస్తకం తనలో నింపిన భాషా పరిజ్ఞానం ఆయనను ఆస్కార్ విజేతను చేసింది. ఆ పుస్తకం కొట్టేసినట్లుగా తన మనసులో ఉండిపోయిన గిల్ట్ పోగొట్టుకోవడానికి, ఆయన ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. తన సొంత ఊరైన చల్లగరిగలో 40 లక్షల రూపాయల సొంత ఖర్చుతో ఒక అధునాతన గ్రంథలయాన్ని నిర్మించారు. ఆ నలభై రూపాయల రుణాన్ని ఇలా 40 లక్షలతో తీర్చుకోవడం ఆయన అక్షరాల పట్ల చూపే గౌరవానికి నిదర్శనం.ఆస్కార్ లైబ్రరీ ఉ ఒక అక్షర దేవాలయం.తను నిర్మించిన ఆ గ్రంథలయానికి 'ఆస్కార్ లైబ్రరీ' అని పేరు పెట్టారు. తనకు ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన ఆస్కార్ అవార్డు స్ఫూర్తితో, తన గ్రామంలోని యువత కూడా అదే స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లైబ్రరీలో కొన్ని వేల పుస్తకాలను అందుబాటులో ఉంచారు. ఒకప్పుడు తను ఒక పుస్తకం కోసం పడిన కష్టం, మరే విద్యార్థి పడకూడదని ఆయన భావించారు. ప్రతి ఒక్కరికీ జ్ఞానం ఉచితంగా అందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అక్షరాన్ని నమ్ముకున్న వాడు ఎప్పుడూ ఒంటరివాడు కాడని, పుస్తకాలే మనిషికి అసలైన స్నేహితులని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.చంద్రబోస్ చేసిన ఈ పని ఇప్పుడు ప్రతి ఒక్కరికీ ఒక పాఠం లాంటిది. చేసిన చిన్న తప్పును సరిదిద్దుకోవడానికి ఆయన ఎంచుకున్న మార్గం ఎంతో గొప్పది. ఒక నలభై రూపాయల పుస్తకం నుంచి మొదలైన ఆయన సాహితీ ప్రయాణం, ఒక గ్రామంలో అక్షర వెలుగులు నింపే స్థాయికి చేరింది.

## టాలీవుడ్ చందమామ అందం సీక్రెట్ ఇదే



ముట్టుకుంటే కందిపోయే అందం.. వెన్నెలమ్మలాంటి సోయగంతో కట్టిపడేస్తుంది హీరోయిన్ కాజల్ అగర్వాల్. చందమామలాంటి మోముతో చూడముచ్చటగా ఉంటుంది ఈ వయ్యారి. పెళ్లితో హీరోయిన్ల కథ కంచికే అనుకుంటారు. కానీ అందం విషయంలో అన్ని రూల్స్ బ్రేక్ చేసింది హీరోయిన్ కాజల్. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకున్నాయి.టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. లక్ష్మి కళ్యాణం సినిమాతో అడుగుపెట్టి.. చందమామ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంది ఈ బ్యూటీ. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించింది ఈ అందాలు ముద్దుగుమ్మ. టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. లక్ష్మి కళ్యాణం సినిమాతో అడుగుపెట్టి.. చందమామ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంది ఈ బ్యూటీ. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించింది ఈ అందాలు ముద్దుగుమ్మ. కానీ అందం, ఫిట్‌నెస్ విషయంలో మాత్రం తగ్గేదేలే అంటుంది. ప్రస్తుతం ఆమె వయసు 40 సంవత్సరాలు. ఈ వయసులోనూ ఏమాత్రం తరగని అందంతో కట్టిపడేస్తుంది. తాజాగా బ్లాక్ డ్రెస్ లో సిండ్రెల్లా మెరిచింది కాజల్. అలాగే తన అందానికి, ఫిట్‌నెస్ సీక్రెట్స్ రివీల్ చేసింది. కానీ అందం, ఫిట్‌నెస్ విషయంలో మాత్రం తగ్గేదేలే అంటుంది. ప్రస్తుతం ఆమె వయసు 40 సంవత్సరాలు. ఈ వయసులోనూ ఏమాత్రం తరగని అందంతో కట్టిపడేస్తుంది. తాజాగా బ్లాక్ డ్రెస్ లో సిండ్రెల్లా మెరిచింది కాజల్. అలాగే తన అందానికి, ఫిట్‌నెస్ సీక్రెట్స్ రివీల్ చేసింది.కాజల్ తప్పనిసరిగా మాయిశ్చరైజింగ్, సన్ స్క్రీన్, హైడ్రేషన్ నైట్ సీరమ్స్ వాడతానని తెలిపింది. అవి తన చర్మాన్ని ప్రశాశవంతంగా మారుస్తాయట. స్కిన్ గ్లో కోసం ప్రత్యేకమైన కేర్ తీసుకుంటానని అంటుంది ఈ వయ్యారి. బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ వ్యాయమాలు, యోగా వర్కవుట్స్ చేస్తుందట. కాజల్ తప్పనిసరిగా మాయిశ్చరైజింగ్, సన్ స్క్రీన్, హైడ్రేషన్ నైట్ సీరమ్స్ వాడతానని తెలిపింది. అవి తన చర్మాన్ని ప్రశాశవంతంగా మారుస్తాయట. స్కిన్ గ్లో కోసం ప్రత్యేకమైన కేర్ తీసుకుంటానని అంటుంది ఈ వయ్యారి. బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ వ్యాయమాలు, యోగా వర్కవుట్స్ చేస్తుందట.సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ యోగా, వర్కవుట్స్ అసలు స్కిప్ చేయనని అంటుంది. అలాగే రోజూ శరీరానికి అవసరమైన వర్కవుట్స్ మాత్రం చేస్తుందట. అలాగే ప్రతి రోజూ 40 నిమిషాల పాటు పైలెట్స్ చేసేలా లక్ష్యం పెట్టుకుంటానని అంటుంది. తాజా పండ్లు, ఆకుకూరలు తీసుకుంటుందిసినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ యోగా, వర్కవుట్స్ అసలు స్కిప్ చేయనని అంటుంది. అలాగే రోజూ శరీరానికి అవసరమైన వర్కవుట్స్ మాత్రం చేస్తుందట. అలాగే ప్రతి రోజూ 40 నిమిషాల పాటు పైలెట్స్ చేసేలా లక్ష్యం పెట్టుకుంటానని అంటు ంది. తాజా పండ్లు, ఆకుకూరలు తీసుకుంటుందికొబ్బరి నీళ్లు, రోజువారీ డైట్ లో తప్పనిసరి అని అంటుంది. పైగా పండ్ల సహజ చ్కరలతో తక్షణ శక్తి, ఆకుకూరల ద్వారా పోషకాలు, నట్స్ ద్వారా అవసరమైన కొవ్వులు అందుతా యని అంటుంది. వయసుతో సంబంధం లేకుండా నిత్యం ఫిట్‌నెస్ పై జాగ్రత్తలు తీసుకుంటుందట. కొబ్బరి నీళ్లు, రోజువారీ డైట్ లో తప్పనిసరి అని అంటుంది. పైగా పండ్ల సహజ చ్కరలతో తక్షణ శక్తి, ఆకుకూరల ద్వారా పోషకాలు, నట్స్ ద్వారా అవసరమైన కొవ్వులు అందుతాయని అంటుంది. వయసుతో లేకుండా నిత్యం ఫిట్‌నెస్ పై జాగ్రత్తలు తీసుకుంటుందట.

## రాక్ స్టార్ అదరగొట్టాడుగా

### పవన్ కల్యాణ్ సాంగ్‌కు దేవి శ్రీ సూపర్బ్ స్టెప్పులు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తోన్న లేటెస్ట్ సినిమా ఉస్తాద్ భగత్ సింగ్. హరీశ్ శంకర్ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత పవన్, హరీశ్ కాంబినేషన్ లో వస్తోన్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్స్, సాంగ్స్ అభిమానులను బాగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల రిలీజైన దేఖ్‌లేంగే సాలా యూట్యూబ్ లో రికార్డులు బద్దలు కొడుతోంది. చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్ గ్రేస్ ఫుల్ గా స్టెప్పులేయడంతో ఈ పాటకు మరింత ఊపునిచ్చింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈ దేఖ్ లేంగే సాలా సాంగే వినిపిస్తోంది. ప్రస్తుతం అభిమానులను ఊపేస్తోన్న ఈ ట్రెండీ సాంగ్ కు దేవి శ్రీ ప్రసాద్ డ్యాన్స్ చేశాడు. హీరోలకు ఏ మాత్రం తక్కువ గాకుండా ఎంతో ఎనర్జిటిక్ గా స్టెప్పులేశాడు. తను కంపోజ్ చేసిన పాటకు తనే ఇలా ఎంజాయ్ చేస్తూ డాన్స్ చేయడం అభిమానులకు చాలా నచ్చింది. అందుకే ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరలవుతోంది.ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీలీ, రాశీ ఖన్నా హీరోయిన్లు నటిస్తున్నారు. ఇద్దరూ పవన్ కళ్యాణ్‌తో తొలిసారి స్క్రీన్ షేర్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తోంది. కోలీవుడ్ సీనియర్ నటుడు పార్థీబన్ కూడా ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని అప్డేట్స్ రానున్నాయి.

## ట్రైలర్ వచ్చేసింది మన శంకరవరప్రసాద్ గారు కుమ్మేశారు



మోస్ట్ అవైటెడ్ సినిమా మన శంకరవరప్రసాద్ గారు. సూపర్ హిట్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ అయిన డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తోన్న ఈ పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రలలో నటిస్తున్న ఈ మూవీలో విక్టరీ వెంకటేశ్ అతిథి పాత్రలో కనిపించనున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్ పై మరింత క్యూరియాసిటీ పెరిగింది. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో తన స్టైల్లో ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు డైరెక్టర్ అనిల్ రావిపూడి. మొదటి నుంచి విభిన్న కంటెంట్లతో వీడియోస్ షేర్ చేస్తున్న డైరెక్టర్.. ఇప్పుడు మెయిన్ ప్రమోషనల్ కంటెంట్ చూపించేశారు. అదేమనండి. మెగా ఫ్యాన్స్ ఎప్పుడప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ట్రైలర్ రిలీజ్ చేశారు.ఆదివారం సాయంత్రం తిరుపతిలోని ఎస్వీ సినీప్లెక్స్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహిస్తుంది చిత్ర యూనిట్. ఇందులో భాగంగానే ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది చిత్రయూనిట్. తాజాగా విడుదలైన ట్రైలర్ అదిరిపోయింది. వింటేజ్ చిరు కామెడీ టైమింగ్.. అనిల్ రావిపూడి డైరెక్షన్ గురించి చెప్పక్కర్లేదు.ఇక సోమవారం నుంచి ప్రమోషన్స్ వేగం పెంచనున్నారు డైరెక్టర్ అనిల్ . జనవరి 5న నెల్లూరిలో సెలబ్రేషన్స్ చేయనున్నారు. అలాగే 6న విశాఖపట్నం, 7న హైదరాబాద్, 8న తాడేపల్లిగూడెం, 9న అనంతపూర్, 10న వరంగల్, 11న బెంగళూరు ఇలా వరుసగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## దళపతి విజయ్ జన నాయకుడు బాలయ్య భగవంత్ కేసరి రీమేకా అసలు నిజం ఇదే



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ నటించిన ఆఖరి చిత్రం ' జన నాయగన్ ' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహించగా_వివిఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించాడు. దళపతి విజయ్ తో పాటు బాబీ డియోల్, మమిత బైజు, పూజా హెగ్డే, నరైన్, ప్రియమణి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. సినిమా ప్రమోషన్లలో భాగంగా శనివారం (జనవరి 03) ట్రైలర్ ను రిలీజ్ అని ప్రచారం జరుగుతోంది. తాజాగా రిలీజైన ట్రైలర్ లోనూ ఇది స్పష్టంగా కనిపించింది. అలాగనీ సినిమా మొత్తం భగవంత్ కేసరి కాదని విజయ్ టీవీకే పార్టీ నేపథ్యన్నిజనాల్లోకి తీస్తుళ్లేలా ఇందులో రాజకీయాలను కూడా చూపించారు.జన నాయగన్ సినిమా ట్రైలర్ లో మమిత బైజు, పూజా హెగ్డే, విజయ్ ల మధ్య వచ్చే

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794